కలం నిఘా
WWW.KALAMNIGHA.COM
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ బుధవారం 30 ఏప్రిల్ 2025
సంపుటి: 15, సంచిక: 23, పేజీలు 8, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam

## జమ్మూకశ్మీర్‌లో... కౌంటర్ టెర్రరిజం ఆపరేషన్లు

పహల్గామ్ దాడి అనంతర పరిస్థితులపై హెూంమంత్రిత్వ శాఖ ఉన్నత స్థాయి సమీక్ష



2

## నేడు టెన్త్ ఫలితాల విడుదల



2

# ఉగ్రవాదం అణచివేతలో సైన్యానికి స్వేచ్ఛ

సైన్యం నిర్ణయం మేరకు ఆపరేషన్ నిర్వహణ

భారత సైన్యం శక్తి సామర్థ్యాలపై అపార నమ్మకం

ఉన్నతస్థాయి సమీక్షలో ప్రధాని స్పష్టమైన ప్రకటన

న్యూఢిల్లీ ఏప్రిల్ 29(నిఘా న్యూస్): ఉగ్రవాదాన్ని అణిచివేసే విషయంలో సైనిక దళాలకు పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నట్లు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రకటించారు. ఆపరేషన్ నిర్వహణ, సమయం, తేదీ, టార్గెట్‌లను సైన్యమే నిర్ణయిస్తుందని, భారత దళాల సామర్థ్యంపై తమకు పూర్తి విశ్వాసం ఉందని చెప్పారు. పహల్గాం దాడి అనంతర పరిణామాలు, భద్రత, సన్నద్ధతపై ప్రధానమంత్రి తన నివాసంలో మంగళవారం సాయంత్రం కీలక సమావేశం నిర్వహించారు. సుమారు గంటన్నర సేపు ఈ సమావేశం జరిగింది. పహల్‌గామ్‌లో ఉగ్రవాదులు దారుణ మారణహెూమానికి పాల్పడి వారం రోజులు పూర్తయింది. ఈ ఘటనలో ..మిగతా 2లో





మిస్ వరల్డ్ పోటీలపై

## రేవంత్ సమీక్ష

మిస్ వరల్డ్ పోటీలకు పటిష్ట ఏర్పాట్లు

లోటుపాట్లు లేకుండా పక్కాగా భద్రతా చర్యలు

చారిత్రక ప్రాంతాల సందర్శనకు ఏర్పాటు

అధికారులను ఆదేశించిన సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్ ఏప్రిల్ 29(నిఘా న్యూస్): మిస్ వరల్డ్ పోటీలను కట్టుదిట్టమైన భద్రతమధ్య నిర్వహించాలని, ఎక్కడా లోటుపాట్లు రాకుండా చూసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పోటీల్లో పాల్గొనేందుకు వస్తున్న వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని ఉన్నతాధికారులను రేవంత్ రెడ్డి ఆదేశించారు. అందులో భాగంగా ..మిగతా 2లో

## అమరావతిపై పార్లమెంటులో చట్టం

శరవేగంగా ప్రధాని రాజధాని పర్యటన ఏర్పాట్లు మరోమారు అధికారులతో కలిసి పరిశీలించిన నారాయణ



2

లక్ష కోట్లు నీటి పాలు చేసి...

# సిగ్గు లేని మాటలు?

తెలంగాణకు శాపంగా మారిన కాళేశ్వర నిర్మాణం

కాళేశ్వరం అవినీతిని కప్పిపుచ్చే యత్నం

కేంద్రం నివేదకను తప్పుపట్టడం దుర్మార్గం

అయినా సిగ్గూఎగ్గు లేకుండా మాట్లాడితే ఎలా

బిఆర్ఎస్ నేతల తీరుపై మండిపడ్డ మంత్రి ఉత్తమ్

హైదరాబాద్ ఏప్రిల్ 29(నిఘా న్యూస్): కాళేశ్వరం ప్రాజెక్టులో తీవ్రమైన లోపాలు ఉన్నట్లు ఎన్‌డీఎస్‌ఏ నివేదిక ఇచ్చిన తర్వాత కూడా భారాస నేతలు సిగ్గుపడటం లేదని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి విమర్శించారు. కావాలని ఎదురుదాడి చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించాలని చూస్తున్నారని మండిపడ్డారు. ఇంతపెద్ద కుంభకోణం జరిగి లక్షకోట్లు నీటి పాలైతే దానిమీద వారికి చీమకుట్టినట్లుగా కూడా లేదన్నారు. 'ఎన్‌డీఎస్ఏ ఎవరు..? వాళ్లెవరు నివేదిక ఇవ్వడానికి' అని కించపరిచేలా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఎక్కువ కమీషన్లు వస్తాయని గత ప్రభుత్వ నేతలు కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టారని ఆరోపించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన కాళేశ్వరం ప్రాజెక్టుపై ఇటీవల ఎన్‌డీఎస్ఏ ఇచ్చిన నివేదికపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. కమీషన్ల కోసం ప్రాజెక్టు అంచనాను భారీగా పెంచుకుంటూ పోయారని మండిపడ్డారు. రూ.80వేల కోట్లకు అనుమతులు తీసుకుంటే, ఇప్పటికే రూ.లక్ష కోట్లు దాటిపోయిందని అన్నారు. వివిధ పేర్లతో కార్పొరేషన్లు ఏర్పాటు చేసి రుణాలు తీసుకున్నారు. అధికశాతం వడ్డీకి స్వల్పకాలిక రుణాలు తీసుకున్నారు. భారాస హయాంలోనే ప్రాజెక్టు నిర్మించారు. వాళ్ల హయాంలోనే కూలిపోయింది. ఇంతకన్నా సిగ్గుచేటు మరోటి ఉండదన్నారు. బ్యారేజీ పూర్తయిన తొలి ఏడాదిలోనే లోపాలు బయటపడ్డాయి. లోపాలు ఉన్నాయని ఇంజినీర్లు చెప్పినా సరే, పట్టించుకోక పోవడంతో నష్ట తీవ్రత పెరిగింది. మేడిగడ్డ నిర్మాణంలో లోపాలపై భారాస ఉన్నప్పుడు కూడా ప్రాథమిక నివేదిక ఇచ్చారు. బ్యారేజీ లోపలి ..మిగతా 2లో






దేశ వ్యతిరేక శక్తులపై...

## స్పై వేర్ సభబే

పెగాసస్ వ్యవహారంపై సుప్రీం సంచలన వ్యాఖ్యలు

పహల్గాం దాడులతో పరిస్థితి ఎలా ఉందో ఊహించుకోవచ్చు

పెగాసస్‌పై విచారణ సందర్భంగా ధర్మాసనం వెల్లడి

2



2

నేడు విజయవాడకు

## రేవంత్ రాక

దేవినేని ఉమ తనయుడి వివాహానికి హాజరు

పెళ్లిలో చంద్రబాబును కలుసుకునే ఛాన్స్



మంచిని చూడలేక...

## కేసీఆర్ కడుపు మండుతుందంట!

పింక్ షర్ట్ వేసుకున్న వారందరికీ చట్టాన్ని చుట్టం చేశారు

ధరణి తప్పులను సరి చేసేందుకే భూ భారతి

ఇందిరమ్మ రాజ్యంలో పేదోడు సన్న బియ్యం తినొద్దా..!

కేసీఆర్‌ను ప్రశ్నించిన మంత్రి పొంగులేటి

ఖమ్మం ఏప్రిల్ 29(నిఘా న్యూస్): వరంగల్ సభలో కేసీఆర్ ఈ రాష్ట్రాన్ని చూస్తుంటే కడుపు మండుతోందని మాట్లాడారు. ఇందిరమ్మ రాజ్యంలో పేదోడు సన్న బియ్యం తింటున్నందుకా.! ఇందిరమ్మ ఇళ్లు పేదోళ్లకు ఇస్తున్నందుకా.? లేక రైతు సోదరులకు రుణమాఫీ సక్రమంగా చేసినందుకా..? ఎందుకు అని అడుగుతున్నానని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. భూ భారతి – 2025 చట్టంపై నిర్వహిస్తున్న అవగాహన ..మిగతా 2లో

జిల్లా పార్టీలో

# మీరే సర్వస్వం: జగన్



గెలుపు బాధ్యతనూ మీదే తీసుకోవాలి

చంద్రబాబు ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది

చంద్రబాబు చేస్తున్న విధ్వంసం అంతా ఇంతాకాదు

పార్టీ జిల్లా అధ్యక్షులతో భేటీలో జగన్ దిశానిర్దేశం

అమరావతి ఏప్రిల్ 29(నిఘా న్యూస్): జిల్లాల్లో మీరే సర్వం.. మీరే పార్టీ.. పార్టీయే మీరు. అని వైకాపా అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ అన్నారు.అంతే కాదు జిల్లాల్లో అన్నిస్థానాల్లో గెలిపించాల్సిన బాధ్యత కూడా మీదే అంటూ జిల్లా అధ్యక్షులపై కీలక బాధ్యతలు మోపారు. వైసీపీ జిల్లా అధ్యక్షులతో పార్టీ కేంద్ర కార్యాలయంలో ప్రత్యేకంగా సమావేశమైన జగన్. పార్టీని బలోపేతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేస్తూ.. కీలక ..మిగతా 2లో

## ప్రధాని పర్యటనకు భారీ ఏర్పాట్లు

మోడీ పర్యటించే ప్రాంతాలను పరిశీలంచిన ఎస్పీజి

అమరావతి ఏప్రిల్ 29(నిఘా న్యూస్): ప్రధాని నరేంద్ర మోడీ మరోసారి ఆంధ్రప్రదేశ్ పర్యటనకు రాబోతున్న వేళ ఏర్పాట్లు ముమ్మరం చేశారు. పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకుంటున్నారు. మే ..మిగతా 2లో





నేడు కేబినేట్

## భద్రతా వ్యవహారాల కమిటీ భేటీ

పహల్గామ్ ఘటన పరిణామాలపై చర్చ

భారత్ గగనతలంపై పాక్‌పై నిషేధం విధించే ఛాన్స్

న్యూఢిల్లీ ఏప్రిల్ 29(నిఘా న్యూస్): పహల్గాం ఉగ్రదాడి ఘటన తర్వాత మరోమారు కేబినెట్ ఆన్ సెక్యూరిటీ బుధవారం సమావేశం కానుంది. బుధవారం ప్రధాని మోడీ అధ్యక్షతన సమావేశం జరగనుంది. ఏప్రిల్ 23న సమావేశమైన భద్రతా వ్యవహారాల కేబినెట్ పుల్వామా దాడిని ఖండిరచింది. సిసిఎస్ సమావేశం అనంతరం భారత్ పాకిస్థాన్‌తో దౌత్య సంబంధాల తగ్గింపుతో పాటు పలు చర్యలను ..మిగతా 2లో

## జిప్‌లైన్ ఆపరేటర్‌పై అనుమానాలు

అతని వ్యవహార శైలి సెల్ఫీ వీడియోలో రికార్డు

విచరణకు సమన్లు ఇచ్చిన ఎన్ఐఎ

2

# దేశ వ్యతిరేక శక్తులపై స్పైవేర్ సభబే

**న్యూఢిల్లీ ఏప్రిల్ 29(నిఘా న్యూస్):** దాదాపు నాలుగేళ్ల క్రితం దేశ రాజకీయాలను కుదిపేసిన పెగాసస్ వ్యవహారం పై సుప్రీం సంచలన వ్యాఖ్యలు చేసింది. దేశ వ్యతిరేక శక్తుల కోసం ఉపయోగిస్తే తప్పు లేదని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఈ స్పైవేర్‌ను వినియోగించి దేశంలోని పాత్రికేయులు, పౌరసమాజ ప్రముఖులపై నిఘా పెట్టారన్న ఆరోపణలపై సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. దీనిపై మంగళవారం విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. జాతీయ భద్రతా ప్రయోజనాల కోసం ఓ దేశం స్పైవేర్‌ను కలిగి ఉండటం తప్పులేదని కోర్టు స్పష్టంచేసింది. అయితే,అది ఎలా,ఎవరిపై ఉపయోగిం చారన్న దాని గురించి ఆలోచించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడిరది. పెగాసస్ ఆరోపణలపై స్వతంత్ర దర్యాప్తు జరిపించాలని కోరుతూ దాఖలైన పిటిషన్లపై జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎన్.కోటీశ్వర్ సింగ్‌తో కూడిన ధర్మాసనం మంగళవారం విచారణ జరిపింది.ఈ సందర్భంగా పహల్గాం ఉగ్రదాడి ఘటనను పరోక్షంగా ప్రస్తావిస్తూ ప్రస్తుతం మన దేశం ఎలాంటి పరిస్థితిలో ఉందో అందరికీ తెలుసు. మనం అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని పేర్కొంది. ఇక, సాంకేతిక బృందం నివేదిక గురించి మాట్లాడుతూ దేశ భద్రత, సార్వభౌమత్వానికి సంబంధించిన నివేదికను బహిర్గతం చేయడం సరికాదు. ఒకవేళ ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న వ్యక్తులు దాని గురించి తెలుసు కోవాలనుకుంటే వారికి సమాచారం అందిస్తాం. అంతేగానీ, వీధుల్లో చర్చించుకునే ఓ డాక్యుమెంట్‌గా ఈ నివేదిక మారకూడదని ధర్మాసనం స్పష్టం చేసింది. ఈసందర్భంగా పిటిషన్ తరఫున న్యాయవాది మాట్లాడుతూ పెగాసస్ స్పైవేర్‌ను ఉపయోగిస్తోందా లేదా అన్న విషయాన్ని కేంద్రం స్పష్టంగా చెప్పాలని డిమాండ్ చేశారు. అంతేగాక, ఈ ఆరోపణలపై దర్యాప్తు జరిపి సాంకేతిక నిపుణుల బృందం నివేదిక కోసం సర్వోన్నత న్యాయస్థానం గతంలో ఆదేశించిందని, ఇప్పటివరకూ ఆ నివేదిక అందలేదని ధర్మాసనం దృష్టికి తెచ్చారు. దాన్ని వెంటనే బహిర్గతం చేయాలని కోరారు. దీనికి ధర్మాసనం బదులిస్తూ దేశం స్పైవేర్‌ను వినియోగిస్తే గనుక అందులో తప్పేముంది. అయితే, దాన్ని ఎవరిపైన ఉపయోగిస్తున్నారన్నదే ఇక్కడ ప్రశ్న. పౌర సమాజంపై కాకుండా దేశ వ్యతిరేక శక్తులపై దీన్ని వినియోగిస్తే గనుక అందులో ఏ తప్పు లేదు. దేశ భద్రత విషయంలో రాజీ పడకూడదు. ఒకవేళ సామాన్య పౌరులపై ఉపయోగిస్తే గనుక దాని గురించి మేం దర్యాప్తు జరిపిస్తాం. ఉగ్రవాదులు గోప్యత హక్కును కోరకూడదు. అయితే, సామాన్య పౌరుల గోప్యతకు మేం తప్పకుండా రక్షణ కల్పిస్తామని స్పష్టంచేసింది. ఇజ్రాయెల్‌కు చెందిన ఎన్‌ఎస్‌వో గ్రూప్ అనే సంస్థ 'పెగాసస్' స్పైవేర్‌ని అభివృద్ధి చేసింది. నిఘా కార్యకలాపాల కోసం ఈ స్పైవేర్‌ను ఎన్‌ఎస్‌వో పలు ప్రభుత్వాలు, ప్రభుత్వ అధీనంలో పనిచేసే సంస్థలకు విక్రయిస్తూ ఉంటుంది. అయితే, ఈ పెగాసస్‌ను ఉపయోగించి పాత్రికేయులు, పౌరసమాజ ప్రముఖుల ఫోన్లను హ్యాక్ చేశారంటూ 2021లో ఓ అంతర్జాతీయ పత్రిక సంచలన కథనం ప్రచురించింది. భారత్ నుంచి 300 మంది ఫోన్లు హ్యాక్ అయినట్లు పేర్కొంది. వీరిలో రాజకీయ ప్రముఖులు కూడా ఉన్నట్లు తెలిపింది. దీంతో ఈ వివాదం దేశ రాజకీయాలను కుదిపేసింది. అనంతరం దీనిపై సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ క్రమంలోనే పెగాసస్‌పై విచారణకు ఆదేశించిన సుప్రీం. ముగ్గురు సభ్యులతో స్వతంత్ర నిపుణుల కమిటీని నియమించింది. ఆ కమిటీ నివేదిక రూపొందించింది.



## జమ్మూకశ్మీర్‌లో... కౌంటర్ టెర్రరిజం ఆపరేషన్లు

**న్యూఢిల్లీ ఏప్రిల్ 29(నిఘా న్యూస్):** పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో తీసుకుంటున్న చర్యలు, భద్రతపై సమీక్షించేందుకు హెూం మంత్రిత్వ శాఖ కార్యాలయంలో మంగళవారం సాయంత్రం అత్యున్నత స్థాయి భద్రతా సమావేశం నిర్వహించారు. దీనికి హెూం శాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ అధ్యక్షత వహించారు. సెంట్రల్ ఆర్మ్‌డ్ ఫోర్సెస్ (సీఏపీఎఫ్), బోర్డర్ సెక్యూరిటీ- ఫోర్స్ (బీఎస్ఎఫ్), సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సీఆర్పీఎఫ్), సహస్ర సీమ బల్ (ఎస్ఎస్బీ), ఇండో-టిబిటెన్ బోర్డర్ పోలీస్ (ఐటీబీపీ), నేషనల్ సెక్యూరిటీ- గార్డ్ (ఎన్ఎస్జీ), అసోం రైఫిల్స్ డైరెక్టర్ జనరల్స్ ఈ సమావేశంలో పాల్గొన్నారు. పహల్గాంలో ఉగ్రవాదులు అత్యంత పాశవికంగా 26 మంది టూరిస్టులను పొట్టనపెట్టుకోవడంతో జమ్మూకశ్మీర్ అంతటా కౌంటర్ టెర్రరిజం ఆపరేషన్లు ఉధృతం చేశారు. ఈ క్రమంలో భద్రతా ఏర్పాట్లు, బలగాల మధ్య సమన్వయం తదితర అంశాలపై చర్చించేందుకు ఎంహెచ్ఏలో అత్యున్నత స్థాయి భద్రతా సమావేశం నిర్వహించారు. అయితే ఈ సమావేశంలో చర్చకు వచ్చిన అంశాల వివరాలను గోప్యంగా ఉంచుతున్నట్లు అధికారులు చెబుతున్నారు. జమ్మూకశ్మీర్‌లో కౌంటర్ టెర్రరిజం ఆపరేషన్ నడుస్తున్నందున ఈ సమయంలో సున్నితమైన అంశాలను వెల్లడించ లేమని అంటున్నారు.



## ఉగ్రవాదం అణచివేతలో సైన్యానికి స్వేచ్ఛ

**మొదటి పేజీ తరువాయి...**

26 మంది పర్యాటకులు మృత్యువాత పడ్డారు. ఈ దాడి తర్వాత కేంద్రం పాకిస్థాన్‌కు బుద్ధి వచ్చేలా పలు నిర్ణయాలు తీసుకుంటోంది. తాజాగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నివాసంలో ఉన్నతస్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మోదీ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ఉగ్రవాద నిర్మూలనకు దృఢచిత్తంతో ఉన్నామని ప్రధాని తెలిపారు. ఉగ్రవాదాన్ని అణిచివేయడం జాతీయ సంకల్పం అని ఆయన అన్నారు. సాయుధ దళాల సామర్థ్యంపై పూర్తి విశ్వాసం ఉందని ఆయన తెలిపారు. తీవ్రవాదం అణిచివేయడంలో, అందుకు తగిన కార్యాచరణ రూపొందించు కోవడంలో సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నామని పేర్కొన్నారు. ఎప్పుడు, ఎలా స్పందించాలో నిర్ణయం తీసుకొనే స్వేచ్ఛ పూర్తిగా సైన్యానిదే అని ఆయన స్పష్టం చేశారు. ప్రధాని అధ్యక్షతన ఈ సమావేశం దాదాపు గంటన్నరపాటు కొనసాగింది. ఈ సమావేశంలో రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, సిడిఎస్ జనరల్ అనిల్ చౌహాన్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోబల్ పాటు వివిధ దళాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఉగ్రవాదాన్ని అణచివేయాలనేదే దేశ సంకల్పమని ప్రధాని మోదీ ఉద్ఘాటించారు. చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ సహా త్రివిధ దళాల అధిపతులతో ఉన్నత స్థాయి సమావేశం సందర్భంగా ప్రధాని మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. పహల్గాం ఉగ్రదాడి అనంతరం దేశంలో అంతర్గత భద్రత, సరిహద్దులో నెలకొన్న పరిస్థితులపై ప్రధాని మోదీ తన నివాసంలో కీలక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాకిస్థాన్‌ను ప్రస్తావించిన ప్రధాని మోదీ, ఉగ్రవాదులు, వారిని పెంచి పోషిస్తున్న వారిని పాతాళంలో తొక్కేస్తామని స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. అంతేకాదు, వారి ఊహకందని రీతిలో చర్యలు ఉంటాయని చెప్పినట్లు సమాచారం. పహల్గాం ఉగ్రఘటనకు ప్రతీకార దాడులు తప్పవని ఊహాగానాలు వ్యక్తమవుతున్న వేళ ప్రధాని మోదీ మాటలు వీటికి మరింత బలాన్ని చేకూరుస్తున్నాయి. మరోవైపు భద్రతారంగ కేబినెట్ కమిటీ బుధవారం సమావేశం కానుంది. వారం రోజుల వ్యవధిలో భేటీ కానుండటం రెండోసారి. అనంతరం మోదీ నేతృత్వంలో రాజకీయ వ్యవహారాల కేబినెట్ కమిటీ సమావేశం కానుందని సమాచారం. ఇందులో సీసీఎస్‌లోని ఐదుగురు సభ్యులతో పాటు- రవాణా, ఆరోగ్య, వ్యవసాయ, రైల్వే మంత్రులు ఉన్నారు. ఇలా కీలక భేటీలు జరిగే ఒకరోజు ముందే త్రివిధ దళాల అధిపతులతో ప్రధాని మోదీ సమావేశం ఏర్పాటు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇదిలా ఉంటే, 2016లో ఉరిలో ఉగ్రదాడి తర్వాత నియంత్రణ రేఖ వెంబడి భారత సైన్యం మెరుపుదాడులు చేసింది. అనంతరం 2019లో సీఆర్పీఎఫ్ బలగాలే లక్ష్యంగా పుల్వామాలో జరిగిన దాడి అనంతరం భారత సైన్యం సర్జికల్ స్ట్రయిక్స్ చేపట్టిన సంగతి తెలిసిందే.

## ప్రధాని పర్యటనకు భారీ ఏర్పాట్లు

**మొదటి పేజీ తరువాయి...**

2వ తేదీన ఏపీ రాజధాని అమరావతి పనులకు భారత ప్రధాని శంకుస్థాపన చేయబోతున్నారు . మోదీ పర్యటనను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఏపీ ప్రభుత్వం.. ఇప్పటికే అన్ని రకాల ఏర్పాట్లను పూర్తి చేసింది. మంత్రులు, అధికారులతో కమిటీలు వేసి ఎప్పటికప్పుడు పనులను పర్యవేక్షిస్తున్నారు.. ఇక, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. ప్రతీరోజూ.. ప్రధాని మోదీ పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లపై సమీక్షలు నిర్వహిస్తూ ఆరా తీస్తున్నారు.. ఇక, ప్రధాని పర్యటనకు మూడు రోజుల ముందే ఎస్పీజీ రంగంలోకి దిగింది.. అమరావతి చేరుకున్న ప్రధాని మోదీ భద్రతా దళం.. ప్రధాని నరేంద్ర మోడీ పర్యటించే ప్రాంతాలను పరిశీలించి మోడీ టూర్ సాగే రూట్లలో ప్రయాణిస్తూ ప్రత్యేకంగా పరిశీలించింది.. హెలిప్యాడ్, సభా వేదిక మార్గం, సభా వేదిక వద్ద భద్రతా ఏర్పాట్లను పరిశీలించింది.. భద్రతా ఏర్పాట్లను ఎస్పజికి స్థానిక అధికారులు వివరించారు. ప్రధాని మోడీ అమరావతి పర్యటనకు సంబంధించిన షెడ్యూల్ ఇప్పటికే ఖరారు అయ్యింది. ప్రధాని మోడీ టూర్‌కు సంబంధించిన షెడ్యూల్ అధికారికంగా ఏపీ ప్రభుత్వానికి అందింది. రాజధాని నిర్మాణ పనుల పునఃప్రారంభంతో పాటు- పలు ప్రాజెక్టులకు ఆయన శంకుస్థాపన చేయనున్న విషయం విదితమే కాగా మే 2వ తేదీన తిరువనంతపురం ఎయిర్‌పోర్ట్ నుంచి ప్రత్యేక విమానంలో మధ్యాహ్నం 12.40 గంటలకు బయల్దేరి.. మధ్యాహ్నం 2.50 గంటలకు మోడీ గన్నవరం ఎయిర్‌పోర్ట్‌కు చేరుకోనున్నారు .. అక్కడి నుంచి హెలికాప్టర్‌లో అమరావతికి చేరుకోనున్నారు. ఏపీ సచివాలయం ఎదురుగా ఉన్న హెలిప్యాడ్ నుంచి 3.30 గంటలకు వేదిక వద్దకు చేరుకుంటారు. ఇక, అప్పటి నుంచి సాయంత్రం 4.45 గంటల వరకు వివిధ కార్యక్రమాల్లో భాగస్వామ్యం కాబోతున్నారు.. మొత్తంగా ప్రధాని మోడీ అమరావతి పర్యటన గంట 15 నిమిషాల పాటు- సాగనుంది.. ఆ తర్వాత హెలికాప్టర్‌లో గన్నవరం ఎయిర్‌పోర్ట్ చేరుకుని.. అక్కడి నుంచి సాయంత్రం 5.20 గంటలకు ఢల్లీకి బయల్దేరి వెళ్లనున్నారు.

## జిల్లా పార్టీలో మీరే సర్వస్వం: జగన్

**మొదటి పేజీ తరువాయి...**

సూచనలు చేశారు. చంద్రబాబు ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. రెడ్ బుక్ రాజ్యాంగం రాష్ట్రంలో అమలవుతోంది.. చంద్రబాబు చేస్తున్న విధ్వంసం అంతా ఇంతాకాదు, విద్య, వైద్యం, వ్యవసాయం ఇలా అన్నిరంగాల్లోనూ విధ్వంసమే, విచ్చలవిడిగా అవినీతి జరుగుతోంది. మద్దతు ధరలు దొరక్క రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. వివిధ జిల్లాల్లో రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని ఆరోపణలు గుప్పించారు. అయితే, రైతుల తరఫున పోరాటాలు చేయాల్సిన అవసరం ఉంది.ఆ మేరకు జిల్లాల్లో రైతులకు అండగా ఉండాలి. రైతుల డిమాండ్లపై పోరాటం చేయాలి. వీటిని ప్రజల్లోకి బాగా తీసుకువెళ్లాలి అని సూచించారు. సాధారణంగా రెండు, మూడు సంవత్సరాలు అయితే కానీ ప్రభుత్వంపై వ్యతిరేకత బయటకు కనిపించదు. కానీ, ఏడాదిలోపే కూటమి ప్రభుత్వం మీద వ్యతిరేకత తీవ్రంగా వచ్చిందన్న వైఎస్ జగన్. అందుకే యుద్ధ ప్రాతిపదికన కమిటీ నిర్మాణం పూర్తిచేయాలి. దీని తర్వాత పార్టీ పరంగా మీకూ, నాకూ పూర్తిగా పని ఉంటుంది. అందరం కలిసికట్టుగా పార్టీపరంగా కార్యక్రమాలు బలంగా ముందుకు తీసుకెళ్లాలని స్పష్టం చేశారు. జిల్లాలో పార్టీ ఓనర్‌షిప్ మీది ప్రజా సంబంధిత అంశాల్లో ఒకరి ఆదేశాల కోసం మీరు ఎదురు చూడొద్దు మీకు మీరుగా స్వచ్ఛందంగా కదలాలని స్పష్టం చేశారు.. నియోజకవర్గ ఇన్‌ఛార్జితో కలిసి మొదట కదలాల్సిందే మీరే ప్రజలకు అండగా మీరు చేస్తున్న కార్యక్రమాల వల్ల అది రాష్ట్రస్థాయి దృష్టిని ఆకర్షిస్తుంది. దీని ద్వారానే మీ పనితీరు బయటపడుతోందన్నారు జగన్. ఇక, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పార్టీ మన్ననలు పొందాల్సిన బాధ్యత మీదన్న జగన్. సమాజంలో గొంతులేని వారికి బాసటగా నిలిచేది వైసీపీయే, ప్రతి సమస్యలోనూ బాధితులకు తోడుగా నిలిచేది వైసీపీయేనన్న జగన్.. మే నెలలోపు మండల కమిటీలు పూర్తిచేయాలి జూన్-జులైల్లో గ్రామస్థాయి, మున్సిపాల్టీలల్లో డివిజన్ కమిటీలు పూర్తిచేయాలి.. ఆగస్టు, సెప్టెంబరు, అక్టోబరులో బూత్ కమిటీలు ఏర్పాటు కావాలి.. జిల్లా స్థాయి నుంచి పార్టీని గ్రామస్థాయి వరకూ తీసుకువెళ్లే బాధ్యతల్లో మీరు ఉన్నారని తెలిపారు. పార్టీ వ్యవస్థీకృతంగా ముందుకు సాగాలి. జిల్లా అధ్యక్షుల పాత్ర పార్టీలో చాలా కీలకమైనదని మీమీ జిల్లాల్లో పార్టీ మీద మీకు పట్టు- ఉండాలన్నారు. పార్టీ బలోపేతం కోసం గట్టిగా కృషిగా చేయాలి. బాధ్యతల నుంచే అధికారం వస్తుంది. జిల్లాల్లో మీరే సర్వం మీరే పార్టీ. పార్టీయే మీరు. జిల్లాల్లో అన్నిస్థానాల్లో గెలిపించాల్సిన బాధ్యత మీదే. అదే తలంపుతో పార్టీని నడపాలని దిశా నిర్దేశం చేశారు. జిల్లాల్లో అన్ని నియోజకవర్గాల్లో గెలిపించే బాధ్యత మీది, అది మీ ప్రధాన బాధ్యత. దీనికోసం ఏం చేయాలన్నదానిపై మీరు గట్టిగా పనిచేయాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. జిల్లాస్థాయి నుంచి గ్రామస్థాయి వరకూ ప్రతి కమిటీ బలంగా ఉండాలి. ఏదైనా నియోజకవర్గ ఇన్‌ఛార్జి పనితీరు బాగోలేకపోతే పిలిచి చెప్పగలగాలి. అప్పటికీ పనితీరు బాగోలేకపోతే ప్రత్యామ్నాయం చూడ్డంలో మీ భాగస్వామ్యం కీలకం అన్నారు. పార్టీలో ఇద్దరి మధ్య వివాదం ఉన్నప్పుడు పిలిచి సమన్వయం చేయాల్సిన బాధ్యత మీది. మీ పరిధిలో 7కు ఏడు గెలిపించాల్సిన బాధ్యత మీది. బాధ్యత, అధికారం రెండూ తీసుకోండి. మీరు సమర్థులని భావించి, మీకు ఈ బాధ్యతలు అప్పగించడం జరిగింది. అసెంబ్లీ నియోజకవర్గాల్లో సమన్వయం చేయడం, జిల్లాస్థాయి నుంచి గ్రామస్థాయి వరకూ కమిటీ నిర్మాణం మీ ప్రధాన బాధ్యత. అలాగే ప్రజా సంబంధిత అంశాల్లో చురుగ్గా ఉండాలి. ప్రతిపక్షంలో ఉన్నప్పుడే మన నాయకత్వ ప్రతిభ బయటపడుతుంది. భారీ లక్ష్యం ఉన్నప్పుడే బ్యాట్స్‌మన్ ప్రతిభ బయటపడుతుంది. అప్పుడే ఆ బ్యాట్స్‌మెన్ ప్రజలకు ఇష్టుడు అవుతాడు. ఇదికూడా అంతే. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మనం చేసే పనులవల్ల మనం ఎలివేట్ అవుతాం. ప్రజల దగ్గర, పార్టీలోనూ గౌరవం పెరుగుతుంది. ఇమేజీ పెరుగుతుంది. మన పనితీరు వల్లే మనం మన్ననలను పొందగలుగుతామని కీలక సూచనలు చేశారు.

## మిస్ వరల్డ్ పోటీలపై రేవంత్ సమీక్ష

**మొదటి పేజీ తరువాయి...**

ఎయిర్ పోర్టులు, అతిథులు బస చేసే హెూటళ్లతోపాటు అందాల పోటీలు జరిగే ప్రదేశాల్లో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని పోలీస్ ఉన్నతాధికారులను ఆదేశించారు. మిస్ వరల్డ్ 2025 ఏర్పాట్లపై ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో భాగంగా ఉన్నతాధికారులకు ఆయన కీలక సూచనలు చేశారు. ఈ పోటీలకు వచ్చే అతిథులు తెలంగాణలోని చారిత్రక కట్టడాలు, పర్యాటక ప్రాంతాలను సందర్శించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్న సూచించారు. విభాగాల వారీగా ఏర్పాట్ల పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలని ఉన్నతాధికారులకు సీఎం వివరించారు. అలాగే నగరంలో పెండిరగ్‌లో ఉన్న బ్యూటిఫికేషన్ పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ మిస్ వరల్డ్ పోటీలు ప్రారంభమయ్యే నాటి నుంచి పూర్తయ్యే వరకు చేపట్టే కార్యక్రమాలు, ఏర్పాట్లకు సంబంధించిన పూర్తి స్థాయి ప్రణాళికను సిద్ధం చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. హైదరాబాద్ వేదికగా 72వ మిస్ వరల్డ్ పోటీలు జరగనున్నాయి. ఇవి మే 7వ తేదీ నుంచి జూన్ 2వ తేదీ వరకు జరగనున్నాయి. వేర్వేరు వేదికలపై వేర్వేరు థీమ్‌లతో వీటిని చేపట్టేందుకు ప్రణాళిక రూపొందించారు.దేశ,విదేశాల నుంచి మిస్ వరల్డ్ పోటీల్లో పాల్గొనేందుకు అతిథులు మే 6, 7 తేదీల్లో హైదరాబాద్ తరలిరానున్నారు. మే 10వ తేదీన గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో మిస్ వరల్డ్ పోటీలు ప్రారంభమవుతున్నాయి. మే 12వ తేదీన బుద్ధభవన్‌లో అందాల భామలతో అధ్యాత్మిక పర్యటన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాగార్జునసాగర్, హదరాబాద్‌లలో హెరిటేజ్ వాక్‌లు ఏర్పాటు చేశారు. ఇక మే 13వ తేదీన చౌమహల్లా ప్యాలెస్‌లో సుందరాంగులు, అతిథులకు వెల్కమ్ డిన్నర్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది.

## నేడు టెన్త్ ఫలితాల విడుదల

**హైదరాబాద్ ఏప్రిల్ 29(నిఘా న్యూస్):** తెలంగాణ పదో తరగతి ఫలితాలు బుధవారం విడుదల కానున్నాయి. ఈ మేరకు విద్యాశాఖ%బ% అధికారికంగా ప్రకటించింది. ఈ సారి కొత్తగా మార్కులతో పాటు సబ్జెక్టుల వారీగా గ్రేడ్స్ ప్రకటించనున్నారు. ఆ విధంగానే మార్క్స్ మెమోలు జారీ కానున్నాయి. మార్చి 21 నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు జరిగిన పది పరీక్షలకు 5 లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు. విడుదలయిన పదో తరగతి ఫలితాలను వెబ్‌సైట్‌లో చూసుకోవచ్చు. ఇక నుంచి పదో తరగతి మెమోల్లో సబ్జెక్టులవారీగా మార్కులు, గ్రేడ్లు ఇవ్వనున్నారు. జీపీఏ అనేది తీసివేయనున్నారు. మార్కుల మెమోలపై సబ్జెక్టులవారీగా రాత పరీక్షలు, ఇంటర్నల్ పరీక్షల మార్కులు, మొత్తం మార్కులు, గ్రేడు పొందుపరచనున్నారు. చివరగా విద్యార్థి పాసయ్యారా ఫెయిల్ అయ్యారా అనేది వివరంగా ఇస్తారు. ఇంకా బోధనేతర కార్యక్రమంలో స్టూడెంట్స్‌కు గ్రేడ్లు ఇస్తారు. వాల్యూ ఎడ్యుకేషన్ అండ్ లైఫ్ ఎడ్యుకేషన్, వర్క్ అండ్ కంప్యూటర్ ఎడ్యుకేషన్, ఆర్ట్ అండ్ కల్చరల్ ఎడ్యుకేషన్, ఫిజికల్ అండ్ హెల్త్ ఎడ్యుకేషన్ అనే నాలుగు కో కరిక్యులర్ యాక్టివిటీస్‌కు సంబంధించిన గ్రేడ్లు కూడా ముద్రిస్తారు.

## నేడు విజయవాడకు రేవంత్ రాక

**హైదరాబాద్ ఏప్రిల్ 29(నిఘా న్యూస్):** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. బుధవారం విజయవాడ వెళ్లనున్నారు. బెజవాడలో జరగనున్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు కుమారుడు వివాహానికి హాజరు కాబోతున్నారు రేవంత్ రెడ్డి.. ఇక, విజయవాడ పర్యటన కోసం ఉదయం 9.15 గంటలకు హైదరాబాద్‌లోని బేగంపేట ఎయిర్‌పోర్ట్ నుంచి బయల్దేరి వెళ్లనున్నారు.. ఉదయం 10.40 గంటలకు కానూరు ధనేకుల ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణానికి చేరుకుంటారు. ఉదయం 10.50 గంటల నుండి 11.30 గంటల వరకు అయన కళ్యాణ మండపం నందు దేవినేని ఉమా కుమారుడు వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించనున్నారు విజయవాడ నుంచి తిరిగి మధ్యాహ్నం ఒంటి గంటకు బేగంపేట్ ఎయిర్‌పోర్ట్‌కు చేరుకోనున్నారు సీఎం రేవంత్ రెడ్డి. కాగా, గత వారం హైదరాబాద్‌లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు.. తన కుమారుడు వివాహానికి సంబంధించిన ఆహ్వాన పత్రికను సీఎంకు అందించి వివాహానికి రావాల్సిందిగా ఆహ్వానించారు. మరోవైపు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో సుదీర్ఘకాలం తెలుగుదేశం పార్టీలో పనిచేసిన రేవంత్ రెడ్డి, దేవినేని ఉమాతో సన్నిహితంగా ఉండేవారు. ఆ తర్వాత పార్టీ మారి తెలంగాణ సీఎం అయినా వారి మధ్య స్నేహ బంధం కొనసాగుతోంది. దీంతో, మిత్రుడి ఆహ్వానం మేరకు ఆయన కుమారుడి వివాహానికి హాజరుకాబోతున్నారు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఇక, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూడా ఈ వివాహానికి హాజరు అయ్యే అవకాశం ఉండడంతో పెళ్లి వేడుకలో రెండు తెలుగు రాష్ట్రాల సీఎంలు కలుసుకునే అవకాశం లేకపోలేదు.

## అమరావతిపై పార్లమెంటులో చట్టం

**అమరావతి ఏప్రిల్ 29(నిఘా న్యూస్):** ప్రధాని మోదీ అమరావతి పర్యటన ఏర్పాట్లు శరవేగంగా పూర్తి కావస్తున్నాయి. చంద్రబాబు, మంత్రులు సమీక్షలు చేస్తూ ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు. అలాగే మంత్రుల కమిటీ కూడా ఏర్పాట్లను పర్యవేక్షిస్తోంది. ఈ క్రమంలో దాదాపు 90 శాతం పూర్తయ్యాయని మంత్రి నారాయణ తెలిపారు. మిగిలిన పనులను బుధవారం నాటికి పూర్తిచేస్తామని చెప్పారు. ప్రధాని పర్యటన ఏర్పాట్లను అధికారులతో కలిసి మంత్రి పరిశీలించారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. రూ.43 వేల కోట్ల పనులను ప్రధాని ప్రారంభోత్సవం చేయనున్నారు. రాజధాని కోసం కేవలం 50 రోజుల్లో ఒక్క సమస్య కూడా లేకుండా రైతులు భూములు ఇచ్చారు. అంతర్జాతీయ స్థాయిలో రాజధాని కట్టాలని సీఎం దిశానిర్దేశం చేశారు. సింగపూర్ సహకారంతో మాస్టర్ ప్లాన్ రూపొందించాం. 365 కి.మీ ట్రంక్ రోడ్లు, 1500 కి.మీ లే ఔట్ రోడ్లు నిర్మించేలా ప్లాన్ ఉంది. గతంలోనే రూ.41 వేలకోట్లకు పనులు ప్రారంభమయ్యాయి. 2019కు ముందు రూ.5 వేల కోట్ల బిల్లులు కూడా చెల్లించాం. గత ప్రభుత్వం రాజధానిపై మూడు ముక్కలాట ఆడిరది. న్యాయపరమైన సమస్యలు లేకుండా ముందుకెళ్లేందుకు ఇంత సమయం పట్టింది. మూడేళ్లలో రాజధాని పనులు పూర్తి చేస్తాం. సోమవారం అమరావతి ప్రాంత రైతులతో సీఎం రెండు గంటలపాటు మాట్లాడారు. 29 గ్రామాల రైతులను ప్రధాని సభకు రావాలని సీఎం స్వయంగా ఆహ్వానించారు. అమరావతిపై పార్లమెంట్‌లో చట్టం చేయాలని రైతులు కోరారు. ఈ అంశాన్ని పరిశీలించాలని అధికారులకు సీఎం సూచించారని నారాయణ తెలిపారు. అన్నీ సక్రమంగా సాగుతున్నాయి. ఇక రాజధాని నిర్మాణం వేగం పుంజు కుంటుందని మంత్రి అన్నారు.

## నేడు కేబినేట్ భద్రతా వ్యవహారాల కమిటీ భేటీ

**మొదటి పేజీ తరువాయి...**

చేపట్టిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో దాడికి అనంతర పరిణామాలను కేబినెట్ చర్చించనుంది. అలాగే ఏదైనా ముఖ్య నిర్ణయాలపైనా చర్చించే అవకాశం ఉంది. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలోకేంద్ర ప్రభుత్వం వరుసగా కీలక భేటీలు నిర్వహిస్తోంది. దేశ భద్రతపై అత్యున్నత నిర్ణయాలు తీసుకునే క్యాబినెట్ కమిటీ ఆన్ సెక్యూరిటీ బుధవారం సమావేశం కానుంది. దీనికి ప్రధాని నరేంద్రమోదీ అధ్యక్షత వహించనున్నారు. ఘటన జరిగిన వెంటనే ఈ కమిటీ ఒకసారి భేటీ అయిన సంగతి తెలిసిందే. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన తొలిసారి గత బుధవారం దిల్లీలో జరిగిన భద్రతా వ్యవహారాల క్యాబినెట్ కమిటీ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఈ నరమేధానికి పాల్పడిన ముష్కరులను శిక్షించడంతో పాటు వారిని ఎగదోస్తున్న శక్తులనూ బాధ్యులుగా నిలబెడతామంటూ పాకిస్థాన్‌ను గట్టిగా హెచ్చరించింది. సీమాంతర ఉగ్రవాదాన్ని వీడే వరకూ పాక్ పట్ల కఠినంగా వ్యవహరించాలని నిర్ణయించింది. దౌత్య సంబంధాల స్థాయినీ తగ్గించింది. సింధూ జలాల ఒప్పందం అమలును తక్షణమే నిలిపివేసింది. మరోవైపు సోమవారం ప్రధానమంత్రి నరేంద్రమోదీతో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ భేటీ అయిన సంగతి తెలిసిందే. పహల్గాంలో పరిస్థితులతో పాటు భద్రతా సన్నద్ధతపై సైన్యం తీసుకున్న నిర్ణయాలను ఆయనకు వివరించారు. దాదాపు 40 నిమిషాల పాటు ఈ సమావేశం జరిగింది. ఇదిలావుంటే పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో భారత్-పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. తమపై ఆంక్షలు విధించిందనే అక్కసుతో భారత్‌పై పాకిస్థాన్ విషం చిమ్మింది. తమ గగనతలంపై మన దేశ విమానాల రాకపోకలపై నిషేధం విధించింది. ఈ నేపథ్యంలో న్యూదిల్లీ కూడా దీనిపై ప్రతీకార చర్యలకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. పాక్ విమానయాన సంస్థలకు మన గగనతలాన్ని మూసివేసే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఇక, పాకిస్థానీ నౌకలు కూడా భారత పోర్టుల్లోకి రాకుండా నిషేధం విధించనున్నట్లు తెలుస్తోంది. ఈమేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ పలు ఆంగ్ల మీడియా కథనాలు పేర్కొంటున్నాయి. ప్రస్తుతం ఈ ప్రతిపాదన పరిశీలన దశలో ఉంది. ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదని కేంద్ర ప్రభుత్వానికి చెందిన ఓ అధికారి వెల్లడిరచినట్లు సమాచారం. ఒకవేళ దీనిపై భారత్ నిర్ణయం తీసుకుంటే, అది పాక్ ఎయిర్‌లైన్లపై పెను ప్రభావం చూపించే అవకాశం ఉంది. పాక్ విమానాలు కౌలాలంపూర్ సహా మలేసియాలోని ఇతర నగరాలు, సింగపూర్, థాయ్‌లాండ్ వంటి ప్రాంతాలకు వెళ్లాలంటే మన గగనతలాన్ని దాటాల్సిందే. ఇప్పుడు భారత్ నిషేధం విధిస్తే దక్షిణాసియా ప్రాంతాలకు వెళ్లేందుకు చైనా లేదా శ్రీలంక మీదుగా విమానాలను మళ్లించాల్సి ఉంటుంది. అప్పుడు ప్రయాణ సమయం పెరగడంతో పాటు నిర్వహణ పైనా అదనపు భారం పడుతుంది. ఇప్పటికే ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకు పోయిన పాక్ ఎయిర్‌లైన్లకు ఇది మరింత శరాఘాతంగా మారనుంది. ఉద్రిక్తతల నేపథ్యంలో ఇటీవల మన విమానాలకు పాక్ తమ గగనతలాన్ని మూసివేసిన సంగతి తెలిసిందే. దీంతో భారత ఎయిర్‌లైన్లు కూడా ప్రత్యామ్నాయ మార్గాల్లో విమానాలు నడుపుతున్నాయి. అయితే, ఈ నిర్ణయంతో ఆర్థికంగా మనకంటే పాక్‌కే ఎక్కువ నష్టం అని నిపుణులు చెబుతున్నారు. ఇప్పటివరకు భారత్ నుంచి పాక్ గగనతలం మీదుగా వారానికి 800లకు పైగా అంతర్జాతీయ విమానాలు రాకపోకలు సాగించేవి. 2019లో పుల్వామా ఉగ్రదాడి అనంతర పరిణామాల నేపథ్యంలో దాదాపు 5 నెలల పాటు- పాక్ తమ గగనతలంలో భారత విమానాలపై ఆంక్షలు విధించింది. దీంతో అప్పట్లో ఆ దేశం 100 మిలియన్ డాలర్ల పైగా నష్టపోయినట్లు సమాచారం.

## లక్ష కోట్లు నీటి పాలు చేసి సిగ్గు లేని మాటలు?

**మొదటి పేజీ తరువాయి...**

భాగంలో నీళ్లు భూమిలోకి పోయి బ్యారేజీ వెలుపలకు వస్తున్నాయి. బ్యారేజీ నిర్మాణానికి మట్టి పరీక్షలు, నాణ్యత పరీక్షలు చేయలేదు. అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లోనూ సీపేజీ ఉందని ఎన్‌డీఎస్‌ఏ నివేదిక చెబుతోంది. నిర్మాణం మొదలుపెట్టిన 6 నెలల తర్వాత సీడబ్ల్యూసీకి డీపీఆర్ పంపించారు. ప్రాజెక్టును తుమ్మిడిహట్టి నుంచి మేడిగడ్డకు మార్చవద్దని ఐదుగురు విశ్రాంత ఇంజినీర్లతో కేసీఆర్ ఏర్పాటు చేసిన నిపుణుల బృందమే చెప్పింది. సీడబ్ల్యూసీకి ఇచ్చిన డీపీఆర్‌లో కూడా తర్వాత ఇష్టారాజ్యంగా మార్పులు చేశారు. డీపీఆర్‌కు విరుద్ధంగా కేసీఆర్ ఎలా చెప్తే అలా నిర్మించేశారు. భారాస నేతల నిర్లక్ష్యం, కక్కుర్తి, అవినీతి వల్ల ప్రాజెక్టు పనికిరాకుండా పోయిందని ఉత్తమ్ మండిపడ్డారు. వజ్రోత్సవ సభలో ఏదేదో మాట్లాడిని కేసీఆర్ దీనిపై ఎందుకు నోరు మెదపలేదన్నారు. ఎన్‌డీఎస్‌ఏ అనేది పార్లమెంట్ చట్టం ద్వారా ఏర్పడిరది. చట్టం చేసినప్పుడు భారాస ఎంపీలు మద్దతిచ్చారు. బ్యారేజీల భద్రతపై ఎన్‌డీఎస్‌ఏ అత్యున్నత బోర్డు. దేశంలోని 700 బ్యారేజీల భద్రతను పరిశీలిస్తోంది. వివిధ అంశాల్లో అంతర్జాతీయ స్థాయి నిపుణులతో ఈ బోర్డు ఏర్పాటైంది. తుమ్మడిహట్టి కాదని మేడిగడ్డ వద్ద ప్రాజెక్టు నిర్మించడమే ప్రధాన లోపమని ఎన్‌డీఎస్‌ఏ చెప్పింది. మేడిగడ్డ ప్రతిపాదనను సీడబ్ల్యూసీ ప్రారంభంలోనే తోసిపుచ్చింది. ఇవన్నీ మరచి బిఆర్ఎస్ నేతలు మాట్లాడడానికి సిగ్గుండాలని అన్నారు.

## మంచిని చూడలేక... కేసీఆర్ కడుపు మండుతుందంట!

**మొదటి పేజీ తరువాయి...**

సదస్సుల్లో భాగంగా ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం సుర్దేపల్లిలో మంగళవారం నిర్వహించిన అవగాహన సదస్సులో మంత్రి పొంగులేటి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ,గత ప్రభుత్వం అనాలోచితంగా ఆర్భాటంగా ధరణి చట్టాన్ని రూపొందించిందన్నారు. పింక్ కలర్ షర్ట్ వేసుకున్న వారందరికీ చట్టాన్ని చుట్టం చేశారని ఆరోపించారు. వారి హయంలో మూడున్నరేళ్ల పాటు ధరణి ఉన్నా కనీసం విధివిధానాలు రూపొం దించలేదని విమర్శించారు. ధరణి చట్టం వల్ల ఎంతో మందికి నష్టం జరిగింది తప్ప లాభం జరగలేదని తెలిపారు.ఆ నష్టాన్ని , కష్టాన్ని పూడ్చేందుకే భూ భారతి చట్టాన్ని ఇందిరమ్మ రాజ్యంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తీసుకు రావడం జరిగిందన్నారు. 18 రాష్ట్రాల్లో ఉన్న రెవెన్యూ చట్టాలను క్షుణ్ణంగా పరిశీలించాక ఆ చట్టాల్లో ఉన్న మంచి చెడులను అన్నింటినీ మేధావులు, రిటైర్డ్ అధికారులు, సీనియర్ కలెక్టర్లతో చర్చించి పేదోళ్లకు న్యాయం జరిగే విధంగా భూ భారతి చట్టాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. సమస్య ఏదైనా దానికి భూ భారతితో శాశ్వత పరిష్కారం జరిగేలా ఈ చట్టం పనిచేస్తుందని తెలిపారు.గత ప్రభుత్వం మాదిరిగా కాంగ్రెస్ పార్టీకి చెందిన వారికి మాత్రమే చట్టం పనిచేయదని పార్టీలకు అతీతంగా ఏ పార్టీకి చెందిన వారైనా వారి సమస్యల్లో న్యాయం ఉంటే ఖచ్చితంగా వారికి ఈ చట్టం ద్వారా న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. మేము తీసుకొచ్చిన చట్టంలో విధి విధానాలను వందరోజుల్లోనే రూపొందించి వాటిని ప్రజలకు అంకితం చేసే కార్యక్రమం ఈ నెల 14వ తేదీన డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి రోజున నిర్వహించడం జరిగిందన్నారు.ఈ చట్టం ప్రజలందరికీ చుట్టంలా పనిచేస్తుందని హామీ ఇచ్చారు.

## జిప్‌లైన్ ఆపరేటర్‌పై అనుమానాలు

**శ్రీనగర్,ఏప్రిల్ 29 (నిఘా న్యూస్):** పెహల్‌గామ్ ఉగ్రదాడికి సంబంధించి ఓ కొత్త వీడియో వెలుగులోకి వచ్చిన విషయం తెలిసిందే. అయితే, ఆ వీడియో పలు అనుమానాలకు తావిస్తోంది. అహ్మదాబాద్‌కు చెందిన ఓ పర్యాటకుడు జిప్‌లైన్ పై రైడ్ చేస్తూ సెల్ఫీ వీడియో తీసుకున్నాడు. అందులో ఉగ్రదాడికి సంబంధించిన దృశ్యాలు రికార్డయ్యాయి. జిప్‌లైన్‌పై ప్రయాణిస్తూ అతడు కేరింతలు కొడుతుండగా.. కింద ఉన్న పర్యాటకులు కేకలు వేస్తూ పరుగులు తీస్తున్న దృశ్యాలు అందులో నిక్షిప్తమయ్యాయి. అంతేకాదు తుపాకీ శబ్దాలు కూడా వినిపించాయి. ఈ రైడ్‌కు ముందు జిప్‌లైన్ ఆపరేటర్ వ్యవహార శైలిపై పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. 'అల్లాహూ అక్బర్' అంటూ మూడుసార్లు జిప్‌లైన్ ఆపరేటర్ అనడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో అతడిని విచారించేందుకు ఎన్ఐఏ సమన్లు జారిచేసినట్లు తెలుస్తోంది. మరోవైపు పెహల్‌గామ్ ఉగ్రదాడికి పాల్పడిన ముష్కరుల కోసం కశ్మీర్ లోయలో వేట కొనసాగుతోంది. గత వారం రోజులుగా కశ్మీర్ లోయను సైన్యం జల్లెడపడుతోంది. ఈ క్రమంలో ఈ కేసు దర్యాప్తులో కీలక విషయాలు వెల్లడయ్యాయి. ఉగ్రవాదులు చైనా మెసేజింగ్ యాప్‌లను వాడినట్లు ఇంటెలిజెన్స్ వర్గాలు గుర్తించాయి. ఈ యాప్‌ల సాయంతోనే ఉగ్రవాదులు భారత సరిహద్దుకు ఆవల ఉన్నవారితో సమాచారాన్ని పంచుకున్నాయని, ఆదేశాలు అందుకున్నాయని వివరించాయి. ఈ యాప్‌లను 2020లో గల్వాన్ ఘర్షణ అనంతరం భారత్ నిషేధించిందని పేర్కొన్నాయి. గల్వాన్ ఘర్షణ తర్వాత ఇండియా నిషేధం విధించిన చైనా మెసేజింగ్ యాప్స్‌లో వీచాట్, క్యూక్యూ ఇంటర్నేషనల్ వంటివి ఉన్నాయి.



ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, సతీమణి బీర్ల అనిత దంపతులను కాచారం శ్రీ రేణుక ఎల్లమ్మ దేవస్థానం వ్యవస్థాపకులు ప్రముఖ ఆధ్యాత్మికవేత్త డాక్టర్.వంగపల్లి అంజయ్య, వేములవాడ రాజరాజేశ్వరి దేవాలయం మల్లికార్జున స్వామి లడ్డు ప్రసాదం అందజేయడం జరిగిందని అన్నారు. వారితో పాటు మాజీ ఏఎంసీ డైరెక్టర్ ఎడ్ల రామిరెడ్డి తదితరులు ఉన్నారు.

*-ఆలేరు, ఏప్రిల్ 29 (నిఘా న్యూస్):*

## వేసవి జాగ్రత్తలపై పోలీసుల సూచనలు

### ఆలేరు ఎస్సై కోమండ్ల రజనీకర్ రెడ్డి



**ఆలేరు, ఏప్రిల్ 29 (నిఘా న్యూస్):** ప్రతి సంవత్సరం వేసవి కాలంలో దొంగతనాలు ఎక్కువగా జరుగుతుంటాయి. వేసవి సెలవులు కావడంతో చాలామంది సొంత ఊర్లకు, వివాహ యాత్రలకు తీర్థయాత్రలకు వెళ్తుంటారు. వేసవిలో ఉడకపోతకు ఆరుబయట నిద్రిస్తుంటారు ఇదే అదనుగా దొంగలు రెచ్చిపోతరు. ప్రజలు అప్రమత్తంగా ఉంటే దొంగతనాలను అరికట్టవచ్చని పోలీసులు పేర్కొంటున్నారు రాత్రి సమయంలో ఆరుబయట నిద్రించేవారు విలువైన ఆభరణాలు ధరించ కూడదని ఊరికి వెళ్లిన సమయంలో పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని విలువైన వస్తువులు ఆభరణాలు నగదు ఇంటిలో ఉంచరాదని ఇంటి లోపల బయట లైట్లు వేసి ఉండాలి టూరు వివరాలను సోషల్ మీడియాలో షేర్ చేయకూడదు మహిళలు ఒంటరిగా బయటికి వెళ్లేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి. అపరిచితుల వ్యక్తులు కదిలికలు పైన అనుమానం వస్తే 100, లేదా 112లో టోల్ ఫ్రీ నెంబర్లకు సంప్రదించాలి. బ్యాంక్ అకౌంట్ ఏటీఎం కార్డులో ఓటీపీ వివరాలు ఎవరికీ చెప్పవద్దని ఆలేరు ఎస్సై కోమండ్ల రజనీకర్ రెడ్డి మండల ప్రజలకు సూచించారు.

## దాసరి జ్ఞాపకార్థం ఉచిత మజ్జిగ పంపిణీ




**కూకట్ పల్లి, ఏప్రిల్ 29 (నిఘా న్యూస్):** దాసరి శ్రీనివాసరావు, ప్రసన్న జ్ఞాపకార్థంగా, కె.పి.హెచ్.బి లోని భాగ్యనగర్ కాలనీలో రాహుల్ దాసరి ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గోల్డ్ మాన్ కొండా విజయ్ ముఖ్య అతిథిగా హాజరై మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి తీవ్రత నుండి ప్రజలకు ఉపశమనం కలిగించే విధంగా మజ్జిగ పంపిణీ చేయడం అనేది అభినందనీయమని, రాహుల్ దాసరి టీంకు తెలిపారు. మరెన్నో సామాజిక కార్యక్రమాలు చేపట్టాలని వారిని ప్రోత్సహించారు. ఈ వేసవి కాలం మొత్తం మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని కొనసాగిస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో దయాసాగర్, శ్రీనివాస్ యాదవ్, హరికుమార్, హరికృష్ణ సతీష్ నాయుడు, బుల్లెట్ రవి, రవీందర్, రాకేష్, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## సీజ్ చేసిన 75 ట్రాక్టర్ల ఇసుక వేలం

### లక్షా 40 వేలకు దక్కించుకున్న రంగాపురం బండమీది లక్ష్మన్న



**పెబ్బేరు, ఏప్రిల్ 29 (నిఘా న్యూస్):** పెబ్బేరు తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం డిప్యూటీ తహసీల్దార్ నందకిషోర్ ఆధ్వర్యంలో మంగళవారం 75 ట్రాక్టర్ల ఇసుకను వేలం పాట నిర్వహించారు. ఈ నెల 15న రంగాపురం గ్రామ శివారులో కొంతమంది అక్రమంగా 75 ట్రాక్టర్ల ఇసుకను నిల్వ చేసి పెట్టారు.అదే రోజు ఆ ఇసుకను తహసిల్దార్ లక్ష్మి, ఎస్ఐ యుగంధర్ రెడ్డి, రెవెన్యూ అధికారులు జప్తు చేసి నిల్వ చేసిన ప్రదేశంలోనే సీజ్ చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆ ఇసుకను వేలం పాట పెట్టగా పెబ్బేరు మండలం రంగాపురం గ్రామానికి చెందిన బండమీది లక్ష్మన్న అనే వ్యక్తి ఒక్క ట్రాక్టర్ కు 1830 రూపాయల చొప్పున 75 ట్రాక్టర్ల ఇసుకకు రూ.1,37,250 లకు దక్కించుకున్నట్లు డిప్యూటీ తహసీల్దార్ నందకిషోర్ తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ రాఘవేంద్ర సీనియర్ అసిస్టెంట్ జ్యోతి రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# మహేశ్వరంలో కాంగ్రెస్ నేతల సమావేశం



**మహేశ్వరం, ఏప్రిల్ 29 (నిఘా న్యూస్):** మహేశ్వరం కాంగ్రెస్ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే కిచెన్నగారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు కందుకూరు మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రాణాప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఢిల్లీ శ్రీధర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు వరంగల్ లో జరిగిన సభలో మాట్లాడిన తీరుకు నిరసనగా సమావేశం ఏర్పాటు చెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదేళ్ళు అధికారంలో ఉండి ఏం సాధించారని గొప్పలు చెప్పారన్నారు. యావత్ తెలంగాణ సమాజం ఆలోచించాలి ఫామ్ హౌస్ లో ఉండి అసెంబ్లీ కి రాని ప్రతి పక్ష నాయకుడు కేసీఆర్, ఆయన కొడుకు పిట్టల దొర కేటీఆర్, ఏతుల హరీష్ రావు తుపాకీ రాముడు మాటలు విని మీ సమయం వృధా చేసుకోవద్దు న్నారు. ఆనాడు ఒక దళిత నాయకుడు సీఎల్పీ లీడర్ ఉంటే ఓర్వలేక ప్రతిపక్షం లేకుండా చేసావు ఇప్పుడేమో ఫైనాన్స్ మినిస్టర్ డిప్యూటీ సీఎంని పట్టుకొని 30 శాతం కమిషన్ తీసుకుంటాన్నారని అని ఒక దళిత నాయకున్ని ఓర్వలేక పోతున్నావా కేసీఆర్. కాంగ్రెస్ సర్కార్ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఏం చేసింది ఏడాదిన్నరలో ఏం చేయనుందో కాంగ్రెస్ పార్టీ చెబుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో మంచాల భాస్కర్, ఎండి.రహీమ్, గుల్వి దేవేందర్, కాషాంశెట్టి కిషన్, గుల్వి రమేష్, మంచాల లక్ష్మయ్య, గంగరి గణేష్, మంచాల రవి,కొత్త మైసయ్య, యాదగిరి రెడ్డి, నిమ్మరాజుల వెంకటేష్, మునుగోజు వెంకటేష్ సాయికిరణ్, రాజభూషణం, బలవంత్, రాములు రాజు మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## కూలీల హక్కులను కాలరాస్తున్న ఎన్ఎం ఎంఎస్ ను రద్దు చేయాలి



**హసన్‌పర్తి, ఏప్రిల్ 29 (నిఘా న్యూస్):** ఉపాధి హామీ కూలీలైన హక్కుదారుల హక్కులను హరించి కాలరాసే విధంగా తీసుకువచ్చిన నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టం ను రద్దు చేయాలని,ఆధార్ యాప్ లాంటి కొత్త కొత్త జీవోలను సృష్టించి చట్టాన్ని అడుగడుగునా ఉల్లంగిస్తున్నారని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ ఆవేదన వ్యక్తం చేశారు. హసన్‌పర్తి మండలము లోని జయగిరి గ్రామంలో చేరువులో ఫండ్ పనిచేస్తున్న ఉపాది హామీ కూలీలైన హక్కుదారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చుంచు రాజేందర్ మాట్లాడుతూ ఉపాధి హామీ పని ప్రారంభమై ఇరవై యేండ్లు కావస్తున్న ప్రారంభ దశలో ఇచ్చిన పనిముట్లు తప్ప కొత్తగా నేడు ఇచ్చిన దాఖలాలు లేవని కూలీలకు పనిముట్లు అందించాలన్నారు. కొత్త కూలీ కుటుంబాలకు జాబ్ కార్డులు అందించాలన్నారు. ఆర్థిక సంవత్సరంలో వంద రోజుల నుండి రెండు వందల రోజుల పని దినాలను కల్పించాలన్నారు. రోజువారి వేతనం రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న 307 రూపాయలను నుండి 600 రూపాయలకు పెంచాలన్నారు. పనివద్ద కూలీలకు బట్టతో కూడిన పెద్ద టెంట్,కనీస సౌకర్యాలు కల్పిస్తున్న ఉపాధి హామీ సిబ్బందిని అభినందించారు. స్థానికంగా గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు పనులు కల్పిస్తున్న ఫిల్డ్ అసిస్టెంట్ లకు నాలుగు నెలలు కావస్తున్న వేతనాలు చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని వెంటనే ఫిల్డ్ అసిస్టెంట్ లకు వేతనాలు చెల్లించాలని జిల్లా కలెక్టర్, రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జలమండలి సివరేజ్ కార్మికులకు జీతాలు ఇప్పించాలని విజ్ఞప్తి



### వాటర్ వర్క్స్ ఔట్సోర్సింగ్ కార్మికుల యూనియన్ అధ్యక్షులు నారాయణ

**ఉప్పల్, ఏప్రిల్ 29 (నిఘా న్యూస్):** ఉప్పల్ జలమండలి పరిధిలో పనిచేస్తున్న సివరేజ్ కార్మికులకు జీతాలు ఇప్పించాలని వాటర్ వర్క్స్ ఔట్ సోర్సింగ్ కార్మికుల యూనియన్ అధ్యక్షుడు పులిమామిడి నారాయణ ఆధ్వర్యంలో ఉప్పల్ జలమండలి జిఎం సంతోష్ కుమార్ ను ను కలిసి వినతిపత్రం అందచేశారు. కార్మికులకు సబ్బులు, నూనెలు రావడం లేదని జీఎం వద్ద ఆవేదన వ్యక్తంచేశారు. టోపీలు కూడా ఇవ్వకుండా ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను నిర్ధాక్షిణ్యంగా పని చేయిస్తున్నారనే విషయాన్ని యూనియన్ అధ్యక్షుడు పులిమామిడి నారాయణ జనరల్ మేనేజర్ దృష్టికి తీసువెళ్లారు. సృజన్ ఏజెన్సీ పే స్లిప్స్ ఇవ్వకుండా వేధిస్తున్న విషయాన్ని కార్మికులు జీఎం వద్ద తమ గోడు వెళ్లబుచ్చారు. ఈ సందర్భంగా జీఎం సానుకూలంగా స్పందించారనే విషయాన్ని యూనియన్ అధ్యక్షుడు నారాయణ కార్మికులకు తెలియచేశారు. జీతాలు ఇచ్చే ఏజెన్సీల టెండర్ల ప్రక్రియ జరుగుతున్న సందర్భంగా వేతనాలు ఆలస్యం అవుతున్నట్లు, జీతాలతో పాటు టోపీలు, ఐడెంటిటీ కార్డు త్వరలో వచ్చేలా చేస్తానని జీఎం చెప్పినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జనరల్ సెక్రెటరీ కిరణ్, డివిజన్ అధ్యక్షుడు బాబు, యూనియన్ వైస్ ప్రెసిడెంట్ బాలరాజు, శ్రీనివాసరెడ్డి, శ్రీకాంత్ సిద్ధిరాములు, సుధాకర్ కృష్ణ ఉపేందర్ డివిజన్ కార్మికులు పాల్గొన్నారు.

## సంఘమేశ్వరం, కొలనుభారతీ క్షేత్రాలలో ఎంపీ శబరి పూజలు



**నంద్యాల, ఏప్రిల్ 29 (నిఘా న్యూస్):** నంద్యాల జిల్లా కొత్తపల్లి మండలం నల్లమల అటవీ సమీపంలోని కృష్ణా నది ఒడ్డున వెలసిన సప్త నదుల కలయిక, నివృత్తి సంగమంగా ఉన్న పురాతన శ్రీ లలితా సంగమేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రత్యేక పూజలు చేశారు. సంగమేశ్వర ఆలయ ప్రధానార్చకులు తెలకపల్లి రఘురామశర్మ ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి పూర్ణకుంభ స్వాగతం పలికి మూల విరాట్ శ్రీ లలితా సంగమేశ్వర స్వామి వార్లకు బిల్వార్చన, జలాభిషేకం, పంచామృతాభిషేకం, అర్చన, విశేష పూజలు నిర్వహించారు. ఆలయ మర్యాదలతో ప్రధాన అర్చకులు తెలకపల్లి రఘురామ శర్మ ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి తీర్థ ప్రసాదం అందించి ఆశీర్వదించారు. అలాగే కొత్తపల్లి మండలం శివపురం గ్రామ సమీపంలోని నల్లమల అరణ్యంలో చారుఘోషిని నది ఒడ్డున వెలసి ఏకంగా దేశం పేరుతో ప్రఖ్యాతిగాంచి నిత్య పూజలు అందుకుంటున్న చదువులతల్లి సరస్వతీ ఆలయం శ్రీ కొలనుభారతీ ఆలయం, సప్త శివాలయాలు, శ్రీ జనార్దనస్వామి ఆలయాల్లో మంగళవారం నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రత్యేక పూజలు చేశారు. కొలను భారతీ ఆలయ పూజారులు శ్రీనివాసశర్మ, చక్రపాణి శర్మలు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి ఆలయ మర్యాదలతో పూర్ణకుంభ స్వాగతం పలికి శ్రీ కొలను భారతమ్మకు, సప్త శివాలయాల్లో, జనార్ధన్ స్వామి వార్లకు పూజలు చేయించి తీర్థ ప్రసాదం అందించి ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిని ఆశీర్వాదించారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ సంగమేశ్వరం, కొలను భారతీ పుణ్య క్షేత్రాలను ఆధ్యాత్మికంగా, పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని భక్తులకు హామీ ఇచ్చారు.

# డ్రైనేజీ సమస్యను పరిష్కరించండి

### కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 29 (నిఘా న్యూస్):** శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని గోపినగర్ దర్గా, చర్చి బస్తీలలో డ్రైనేజీ సమస్యను వెంటనే పరిష్కరించాలని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ జలమండలి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా స్థానికులు డ్రైనేజీ, సీసీ రోడ్డు, పలు సమస్యలను కార్పొరేటర్ దృష్టికి తీసుకు రావడంతో స్వయంగా సమస్యలను ఇంజనీరింగ్ సెక్షన్ ఏఈ భాస్కర్, వాటర్ వర్క్స్ మేనేజర్ అభిషేక్ రెడ్డి, ఎలక్ట్రికల్ ఏఈ వెంకట్ రామ్ రెడ్డితో కలిసి స్థానికవాసులతో రచ్చబండ వేదికగా మమేకమై వారి ఫిర్యాదులను స్వీకరించి పరిశీలించిన కార్పొరేటర్. ఆయా సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు అనంతరం ఆయన మాట్లాడుతూ గోపినగర్, నెహ్రూనగర్ లలో అసంపూర్తిగా ఉన్న రోడ్లను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలని సూచించారు. డ్రైనేజీ సమస్యను శాశ్వతంగా పరిష్కరించడానికిగాను వెంటనే కొత్త పైపులైన్ ఏర్పాటు పనులు మొదలు పెట్టాలని సూచించారు. త్రాగు నీరు, మురుగు నీటి సమస్యల పరిష్కారం పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. సీసీ రోడ్డు మంజూరు కాగ అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ పనులు పూర్తి చేసిన వెంటనే సీసీ రోడ్డు పనులు ప్రారంభించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు యాదా గౌడ్, దస్తగిరి, రవి, గఫూర్, అశోక్, రజాక్, ఖాజా, నాని, బాలస్వామి, చోటు, చంద్రమౌళి, ప్రవీణ్, ఎజాజ్, జగదీశ్, రాంచందర్, మహిళలు నిరూప, లక్ష్మి, కవిత, గౌసియా బేగం, స్వరూప రాణి, ఎల్లమ్మ, స్థానికనాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త బార్ కోసం దరఖాస్తులు






**నారాయణపేట, ఏప్రిల్ 29 (నిఘా న్యూస్):** నారాయణపేట ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఉన్నటువంటి మక్తల్ మున్సిపాలిటీ నందు కొత్త బార్ కోసం దరఖాస్తులు స్వీకరించడం జరిగింది. ఇందుకోసం (15) మంది సభ్యులు దరఖాస్తు చేసుకోవడం జరిగింది. ఈ దరఖాస్తు చేసుకున్న సభ్యులు నారాయణపేట కలెక్టర్ ఆఫీసులోని కాన్ఫరెన్స్ హాల్ నందు హాజరు కావడం జరిగింది. నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ చే డ్రా తీయడం జరిగింది. ఇందులో లక్కీ విజేత ఎస్ ఐ నెంబర్ 9 అయినటువంటి శివలీల కి దక్కడం జరిగింది. ఈ సమావేశంలో ఎక్సైజ్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ , ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్ ఎస్ఐ లు శిరీష, రమేష్, గురువయ్య అలాగే సిబ్బంది బాలరాజు, ఖాజపాషా, సురేష్, సంతోష్, కృష్ణవేణి, నరేష్, మౌనిక పాల్గొనడం జరిగింది.

## డ్రగ్స్ నిర్మూలనకు విస్తృత తనిఖీలు



**నారాయణపేట, ఏప్రిల్ 29 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లాఉట్కూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నార్కోటిక్స్ స్నైపర్ పోలీసు జాగిలంతో పలు ప్రదేశాలలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించడం జరిగిందని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ తెలిపారు. గంజాయి మత్తు పదార్థాల నిర్మూలన గురించి, అక్రమ రవాణా జరగకుండా ఉట్కూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పకడ్బందీగా తనిఖీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉట్కూరు పోలీసులు విజయ్, నార్కోటిక్స్ స్నైపర్ డాగ్ విక్కి, డాగ్ హ్యాండ్లర్ పరమేష్ పాల్గొన్నారు.

## ప్రజల మౌళిక సదుపాయల కల్పనకు కృషి

### రాజేంద్రనగర్ బీజేపీ ఇంచార్జి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్



**రాజేంద్రనగర్, ఏప్రిల్ 29 (నిఘా న్యూస్):** మైలార్దేవపల్లి డివిజన్ పరిధిలోని అన్ని కాలనీలు బస్తీల్లో ప్రజల విజ్ఞప్తి మేరకు పర్యటిస్తూ సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం డివిజన్ పరిధిలోని దుర్గానగర్ కాలనీలో స్థానికుల విజ్ఞప్తి మేరకు మిగిలి ఉన్న సిసి రోడ్డు ప్రాంతాలను అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ వీలైనంత త్వరగా పనులు ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తేవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు స్థానిక బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.–

## కాలనీ సమస్యల పై కమిషనర్ కు వినతి పత్రం



**మేడిపల్లి, ఏప్రిల్ 29 (నిఘా న్యూస్):** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కాకతీయ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి రెడ్డి ఆధ్వర్యంలో శ్రీలత బద్రునాయక్ సమన్వయంతో సిసి రోడ్లు, డ్రైనేజీ, పార్కుల రక్షణ గురించి పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ త్రిలేశ్వరరావుకు కాలనీ సభ్యులతో కలిసి వివిధ సమస్యల గురించి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలని సభ్యులు నాగిరెడ్డి, ఉపేందర్ రెడ్డి, శ్రీనివాస్, సత్యనారాయణ, రేవంత్ రెడ్డి, సంపూర్ణ, ప్రియాంక, స్వరూప రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ రాష్ట్రానికి విచ్చేసిన జాతీయ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఉదయ్ భాను ఛీబ్ ను మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు కంది శ్రవణ్ కుమార్ రెడ్డి మంగళవారం కలిసి ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఉదయభాను చీబ్ మేడ్చల్ జిల్లాలో జరుగుతున్న యూత్ కాంగ్రెస్ కార్యక్రమాల వివరాలను శ్రవణ్ కుమార్ రెడ్డిని అడిగి తెలుసుకున్నారు.

*-ఉప్పల్, ఏప్రిల్ 29 (నిఘా న్యూస్):*

## లారీల కోసం రోడ్డెక్కిన రైతులు



**పెబ్బేరు, ఏప్రిల్ 29 (నిఘా న్యూస్):** పెబ్బేరు మండలంలోని గుమ్మడం గ్రామంలోని కొనుగోలు సెంటర్‌కు పర్మిట్లు సంచులు హమాలీలు సిద్ధంగా ఉన్నా, వరి ధాన్యం రవాణా కోసం గత ఐదు రోజుల నుంచి లారీలు రాక పోవడంతో మంగళవారం రైతులు రోడ్డెక్కి ట్రాక్టర్లను అడ్డంగా పెట్టి రాస్తారోకో నిర్వహించారు. దీంతో కొల్లాపూర్, పెబ్బేరు వెళ్లే బస్సులు ప్రైవేట్ వాహనాలు ఎక్కడికి అక్కడ నిలిచిపోయాయి. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికొచ్చిందని సంబరపడ్డ సమయంలో అకాల వర్షాలతో ఆగమాగం అయ్యామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. గత నెల రోజుల నుంచి కొనుగోలు కేంద్రంలో వరి ధాన్యం పోసి అరగోస పడుతున్నామని అన్నారు. గత ఐదు రోజుల క్రితం వరి ధాన్యం తీసుకొచ్చామని లారీలు రాక పోవడంతో రైతులు తమ ధాన్యం లారీలు వచ్చేవరకు తమ ధాన్యాన్ని కొనుగోలు చేసేది లేదని నిర్వాహకులు తేల్చి చెప్పడంతో గత ఐదు రోజుల నుంచి లారీల కోసం నిరీక్షించిన రైతులు దిక్కుతోచక రోడ్డు ఎక్కామన్నారు. దీంతో స్పందించిన ఉన్న అధికారులు ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్ తో మాట్లాడి లారీలు పంపిస్తామని హామీ ఇచ్చారు. దీంతో రైతులు రాస్తా రోకోను విరమించారు.

## శ్యామ్ రావు ముదిరాజ్ కు ఉగాది శ్రమశక్తి అవార్డు



**హైదరాబాద్, ఏప్రిల్ 29 (నిఘా న్యూస్):** గత 25 ఏళ్లుగా పాతబస్తీ సంక్షేమ అభివృద్ధి కొరకు కృషి చేస్తున్న ఛత్రినాక ఉప్పుగూడ నివాసి, ప్రముఖ సంఘ సేవకులు కాంగ్రెస్ పార్టీ గ్రేటర్ హైదరాబాద్ ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు కాశమొని శ్యామ్ రావు ముదిరాజ్ కు ఉగాది శ్రమశక్తి అవార్డు-25 కాంగ్రెస్ పార్టీ గ్రేటర్ మాజీ అధ్యక్షులు పల్లె లక్ష్మణ్ గౌడ్, తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్(టీసీసీ) డా.రాజ్ నారాయణ ముదిరాజ్ మంగళవారం రవీంద్రభారతిలో తెలంగాణ మ్యారేజ్ బ్యూరో మీడియేటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాలుగో వార్షికోత్సవ ఉత్సవాలు పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈ అవార్డును ప్రధానం చేశారు. రాష్ట్రం నుంచి వివిధ జిల్లాలలో ప్రజా సంక్షేమం, వివిధ రంగాలలో కృషి చేసిన వారికి అవార్డులు ప్రధానం చేశారు. సంస్థ అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆరే కటిక కార్వాన్ డివిజన్ నాయకులు బి.సూర్య, సంఘ సేవకులు జి.వేణుగోపాల్ పాల్గొన్నారు.

## కూచిపూడిలో రాణిస్తున్న మోక్షదృతి



**ఘట్ కేసర్, ఏప్రిల్ 29 (నిఘా న్యూస్):** కూచిపూడి నాట్యాన్ని అద్భుతంగా చేసి అందరిని మెప్పించిన కళాకారిణి మోక్షదృతి అభినందనీయురాలని యక్షగాన కంఠీరవ, ప్రఖ్యాత కూచిపూడి నాట్యాచార్యులు పసుమర్తి శేషబాబు తెలిపారు. ఘట్ కేసర్ మున్సిపాలిటీ ఎన్ ఎఫ్ సీ నగర్ కు చెందిన మోక్షదృతి నగరంలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ప్రపంచ నృత్య దినోత్సవం సందర్భంగా నిర్వహించిన స్ఫూర్తి నేషనల్ డాన్స్ ఫెస్ట్-2025 కార్యక్రమంలో కూచిపూడి నృత్య కళాకారిణి మోక్షదృతి పాల్గొని అత్యంత ప్రతిభ పాటలను ప్రదర్శించి ప్రశంసలు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమె తల్లిదండ్రులు దోసపాటి శంకర్, ప్రవర్తి లను అభినందించి శాలువాతో సన్మానించారు. నాట్య కళాకారిణి మోక్ష దృతిని ప్రఖ్యాత కూచిపూడి నాట్యాచార్యులు డాక్టర్ పసుమర్తి శేషబాబు, ప్రశంసా పత్రాన్ని అందజేశారు. అకుంఠిత దీక్ష, పట్టుదలతో అత్యుత్తమ ప్రదర్శనలు ఇచ్చి జాతీయ, అంతర్జాతీయ గుర్తింపు సాధించాలని అభినందించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, నృత్యాచార్యులు, నాట్య గురువులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# మేడే ను జయప్రదం చేయండి

- మే డే స్ఫూర్తితో కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటం
- కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ పినపాక ప్రభాకర్



**షాద్ నగర్, ఏప్రిల్ 29 (నిఘా న్యూస్):** కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్మిక చట్టాల మార్పు చేస్తూ, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రవేటు పరం చేయటం లాంటి కార్మిక వ్యతిరేక విధానాలను అమలు చేస్తూ, కార్మిక రంగాన్నే నిర్వీర్యం చేస్తూ, కార్మికులను కట్టు భానిసలుగా చేసి యాజమాన్యాలకు లాభాలు చేకూర్చే విధంగా చేస్తున్న ప్రయత్నాలను ఐక్యంగా తిప్పి కొట్టాలని, ఈ మేడే స్ఫూర్తి తో కార్మిక వర్గం ఐక్యంగా పోరాడాలని కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ పినపాక ప్రభాకర్ పిలుపునిచ్చారు. ఇప్పటికే అనేక రంగాలలో కార్మికులు ఉపాధి కోల్పోయి అనేక అవస్థలు పడుతున్నారు. ఉపాధి కోల్పోయిన కార్మికులను ఆదుకోకుండా సోద్యం చూస్తోంది. ఇప్పటికే అనేక పరిశ్రమలు శాశ్వత కార్మికులను తొలగించి, చట్టాలకు వ్యతిరేకంగా రోజువారీ కార్మికులను నియమించుకుని బానిసలుగా పని చేయించుకుంటున్నారని, ప్రావిడెంట్ ఫండ్ కట్టకుండా ఎగ వేసిన యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం లేదని, పరిశ్రమలపై అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్ల యాజమాన్యాలు ఇష్టా రాజ్యాంగ భద్రతా ప్రమాణాలను పాటించక పోవడం తో అనేక పరిశ్రమలలో ప్రమాదాలు జరిగి కార్మికులు మరణిస్తున్నారని. అయినా చర్యలు లేవన్నారు. కార్మికులకు ఎలాంటి అన్యాయం జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేశారు. ఇప్పటికే అనేక పారిశ్రామిక ప్రాంతాలలో కార్మికులు అనేక సమస్యలతో సతమతం అవుతున్నారు. ఇప్పటికే ఉన్న అనేక చట్టాలు అమలు కాక కార్మికులు అనేక ఇబ్బందులు పడుతుంటే ఉన్న చట్టాలు అమలు చేసే బాధ్యత తీసుకోకుండా యాజమాన్యాలకు అనుకూలంగా చట్టాలను మార్చి కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లు తీసుకొచ్చి కార్మికులను బానిసలుగా మార్చే ప్రయత్నం చేస్తుంది. ఈ లేబర్ కోడ్ లు అమలైతే కార్మికులు కట్టు బానిసల్లా బతకాల్సిన పరిస్థితి. కావున ఈ లేబర్ కోడ్ లను రద్దు చేయటం కోసం ఈ నెల 20 న జరిగే దేశవ్యాప్త సమ్మెలో భాగస్వాములు కావాలని కోరారు. సంఘాలు ఎన్ని ఉన్నా, ఎవరి జెండా అజెండా వేరైనా కనీసం ఈ మేడే నుండైనా సమస్యలపై ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని, అందరూ కార్మిక సంక్షేమం కోసం ఐక్య ఉద్యమాల నిర్మాణానికి ముందుకు రావాలని కోరారు. ఇంత జరుగుతున్నా కార్మిక వర్గం కొన్ని ప్రాంతాల్లో రాజకీయ నాయకుల మాయ మాటలలో పడి మోసపోతున్నారని, వారిని చైతన్య పరిచి వాస్తవాలు తెలియజేయాల్సిన బాధ్యతను తీసుకోవాలని, కార్మికుల కోసం, కార్మికుల హక్కుల కోసం పోరాడేది ఎర్రజెండా మాత్రమేనని, జెండాలో గుర్తులు ఎన్ని ఉన్నా న్యాయం జరిగేది ఎర్రజెండా తోనే అన్నారు. ఈ మేడే సందర్భంగా జరిగే కార్యక్రమాలలో కార్మిక వర్గం అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# ఇంటి నెంబర్ ఇస్తే పన్నులు కట్టడానికి సిద్ధం

- వసతులు కల్పించారు, పన్నులు కట్టించుకోవడం లేదు
- దేవేందర్ నగర్ లో ఆరు వందల కుటుంబాల దీనస్థితి



**బోడుప్పల్, ఏప్రిల్ 29 (నిఘా న్యూస్):** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని దేవేందర్ నగర్, రాజీవ్ నగర్, దేవేందర్ నగర్ ఫేస్ 2, అంబేద్కర్ నగర్, లో ఇంటి నెంబర్లు లేక పేద ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గత 25 సంవత్సరాలు క్రింద హెచ్ఎండిఏ హుడా లే అవుట్ లో అప్పటి ప్రభుత్వం పేద ప్రజలకు పట్టాలు ఇవ్వడం జరిగింది. అందులోని కొంతమందికి గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఇంటి నెంబర్లు ఇవ్వడం జరిగింది. కానీ కొంతమంది ఆర్థిక ఇబ్బందితో ఇండ్లు నిర్మించుకోలేక గుడిసెల్లోనే ఉండడం వల్ల వారికి ఇంటి నెంబర్లు ఇవ్వలేదు. కొంతమంది ఆర్థిక ఇబ్బందులతో పిల్లల చదువుల కోసం ,పెండ్లిల కోసం వచ్చిన స్థలాన్ని అమ్ముకోవడం జరిగింది. గత 15 సంవత్సరాల నుండి ఆ స్థలాలను కొని ఇండ్లు నిర్మించుకొని ఉంటున్న పేద ప్రజలలో కొందరికి మాత్రమే ఇంటి నెంబర్ ఇచ్చినారు. ఇప్పటికీ సుమారు 600 కుటుంబాలకు ఇంటి నెంబర్ లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు. మున్సిపల్ కార్పొరేషన్ నుండి మంచి నీటి సౌకర్యం, కరెంటు సౌకర్యం, రోడ్ల సౌకర్యం, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, అన్ని వసతులు కల్పించిన ఇంటి నెంబర్లు ఇవ్వడం లేదు. ఇప్పటికైనా బోడుప్పల్ కమిషనర్ పేద ప్రజలపై దయ చూపి మాకు ఇంటి నెంబర్లు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించండి

### మంత్రి పొంగులేటికి టీయుడబ్ల్యూజె(ఐ జెయు) వరంగల్ జిల్లా కమిటీ విజ్ఞప్తి



**వరంగల్, ఏప్రిల్ 29 (నిఘా న్యూస్):** టీయూడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంత్రి, జిల్లా ఇంచార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి జర్నలిస్టుల ప్రధాన సమస్యల పరిష్కారం గురించి మంగళవారం వినతి పత్రం అందించారు. మంగళవారం వరంగల్ ఉరుసు గుట్ట సమీపంలోని నాని గార్డెన్స్ లో జరిగిన భూభారతి పై ప్రజలకు అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటిని టీ యు డబ్ల్యూ జే (ఐ జే యు) జిల్లా అధ్యక్షులు శ్రీరామ్ రామచందర్, ప్రధాన కార్యదర్శి మట్టా దుర్గాప్రసాద్,జిల్లా కమిటీ బాధ్యులు మంత్రిని కలిసి జర్నలిస్టుల చిరకాల వాంఛ డబల్ ఇండ్లను, ఇళ్ల స్థలాలను వరంగల్ జిల్లా లోని వర్కింగ్ జర్నలిస్టులకు కేటాయించాలని వినతి పత్రం అందజేసారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా యూనియన్ ఉపాధ్యక్షులు కూర్న వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శులు బొమ్మినేని సతీష్ గౌడ్, చిర్ర రాజు, కమిటీ సభ్యులు అక్రం.బాబర్ బషీర్, యూనియన్ నాయకులు పెరుమాండ్ల మధుసూదన్, కందుల శ్రీధర్, నిమ్మకాయల నరేష్, సిద్దోజు నితీష్, పారిజాతం సంతోష్ కుమార్, పేసరి రాజేంద్రప్రసాద్, రజిని నాయుడు, తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు.

# మేడ్చల్ లో జిఎంపిఎస్ మహాసభలు విజయవంతం



**మేడ్చల్, ఏప్రిల్ 29 (నిఘా న్యూస్):** జీఎంపీస్ మేడ్చల్ మండల రెండవ మహాసభలను విజయవంతంగా నిర్వహించడం జరిగిందని మేకల కుమార్ తెలియజేశారు. ఈ సందర్భంగా జీఎంపీస్ మేడ్చల్ - మల్కాజ్గిరి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మేకల కుమార్, ఎక్కలదేవి కొమురయ్య మాట్లాడుతూ జీఎంపీస్ కమిటీ అనేక సమస్యల పైన పోరాటం చేసిందని ఇప్పుడున్న పరిస్థితిలో గొర్రెల మేకల పెంపకం దారులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని, గొర్రెలు మేకలు మేపడానికి స్థలం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రభుత్వం సబ్సిడీ మీద దాన సరఫరా చేసి, గొర్రెల, మేకలకు ప్రభుత్వమే ఉచితంగా ఇన్సూరెన్స్ చేయాలన్నారు. ప్రభుత్వం గొర్రెల,మేకలకు మూడు నెలలకు ఒకసారి నట్టల నివారణ మందులు ఇవ్వాలని, ఆసుపత్రిలో వ్యాక్సిన్లు మందులు అందుబాటులో ఉండేలా చూడాలని, పశువైద్యశాలను ఉదయం 7 గంటల నుండి ప్రారంభించేల మార్పు చేయాలన్నారు. 50 సంవత్సరం దాటిన గొర్రెల కాపరికి ఐదు వేల పింఛన్ ఇవ్వాలి. వివిధ ప్రమాదంలో చనిపోతున్న గొర్రెల కాపరికి 10 లక్షల ఎక్స్గ్రేషన్ ప్రభుత్వం చెల్లించాలి.కేంద్ర ప్రభుత్వం ఎన్ఎల్ఎం పథకంలో గొల్ల కురుమ యువతకు 50 శాతం రిజర్వేషన్లు గొర్రెల ఫామ్స్ ఏర్పాటుకు అవకాశం ఇవ్వాలని, దొడ్డి కొమురయ్య విగ్రహాన్ని మేడ్చల్ జిల్లా కేంద్రంలో పెట్టాలని డిమాండ్ చేశారు. మేడ్చల్ మండల నూతన కమిటీ ఎన్నిక మేడ్చల్ మండలం నూతన కమిటీని 25 మందితోని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులు గా సల్ల పెద్ద కృష్ణ, ప్రధాన కార్యదర్శిగా కొడే శ్రీశైలం, గౌరవ అధ్యక్షులు బుల్లి వెంకటేశం, ఉపాధ్యక్షులు కురుమ పర్వతాలు, మాసిని మల్లేష్, సందపురం మల్లేష్, ఎర్రోళ్ల అశోక్, సహాయ కార్యదర్శి లు ఇట్టబోయిన అనిల్ కుమార్, స్నానం కృష్ణ, చీరల సందీప్, దాసారం వెంకటేష్,సభ్యులు బండ నాగరాజు, బొల్లి మహేష్, పయ్యల సత్యనారాయణ, ఎర్రగుళ్ల రవి,వడ్డేపల్లి పోచయ్య, పింజరుల కనకరాజు,గాయత్రి కృష్ణ, మద్దెల బాల నరసింహ, బుల్ల బోయిన చిన్న తుప్పతి కుమార్, చీరల సాయికుమార్, మామిళ్ళ ఆనంద్,సిహెచ్ యాదగిరి, నిమ్మల కిషోర్,జిల్లా ఉపాధ్యక్షులు సానం మల్లేష్, జిల్లా సహాయ కార్యదర్శి భావని వెంకటేశం, మాజీ కౌన్సిలర్ కొడే మహేష్ మందపురం నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ జన సమితి ఆవిర్భావ వేడుకలు



**ముషీరాబాద్, ఏప్రిల్ 29 (నిఘా న్యూస్):** తెలంగాణ జన సమితి ఏడవ ఆవిర్భావ వేడుకలు ముషీరాబాద్ నియోజకవర్గంలో ఘనంగా జరిగాయి. అడిక్ మెట్ డివిజన్ తెలంగాణ జన సమితి అధ్యక్షుడు కాకునూరి సుధాకర్ ఆధ్వర్యంలో రాంనగర్ గుండు వద్ద ఏర్పాటుచేసిన ఆవిర్భావ వేడుకలలో తెలంగాణ జన సమితి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎం. నరసయ్య ముఖ్య అతిథిగా హాజరై పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ ఈ ఏడు సంవత్సరాల కాలంలో ఎన్నో అద్భుత విజయాలను సాధించిందని, తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రజలకు ఇచ్చిన తెలంగాణ ఆకాంక్షలను నెరవేర్చడానికి అహర్నిశలు కృషి చేసిందని అన్నారు. నిరుద్యోగ సమస్యపై, రైతాంగ సమస్యపై, ఆర్టీసీ సమస్యలపై, ఆదివాసీల సమస్యలపై పోరాడుతూనే ప్రజాస్వామ్యాన్ని కాపాడడం కోసం శ్రమించిందని అన్నారు. రాష్ట్రంలో కొనసాగుతున్న నియంతృత్వ ప్రభుత్వాన్ని గద్దెదించడానికి ప్రజలను చైతన్యం చేసిందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడుకుంటూ ఉద్యమ ఆకాంక్షల సాధనకు కృషి చేస్తుందని నర్సయ్య వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ముషీరాబాద్ జన సమితి కన్వీనర్ మెరుగు శ్రీనివాస్ యాదవ్, బీసీ జన సమితి అధ్యక్షుడు ఎస్ జస్వంత్ కుమార్, జన సమితి నగర ఉపాధ్యక్షుడు పునిరెడ్డి జయపాల్ రెడ్డి, నాయకులు ప్రేమ్ కుమార్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని ఓదార్చిన ఎమ్మెల్యే మల్లారెడ్డి



**మేడ్చల్, ఏప్రిల్ 29 (నిఘా న్యూస్):** రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు మహేందర్ చారి కుటుంబాన్ని మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి పరమార్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఇటీవల మేడ్చల్ మండలం మైసిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు మహేందర్ చారి రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స పొందుతూ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి మృతిచెందిన మహేందర్ చారి ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరమార్శించారు. అదేవిదంగా ఆర్థిక సహాయంగా 50వేల నగదు మృతుడి కుటుంబానికి అందజేశారు. అనంతరం నూతన్ కల్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భాస్కర్ అమ్మ మృతి చెందడంతో వారి కుటుంబాన్ని మల్లారెడ్డి పరమార్శించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దయానంద్ యాదవ్, ప్రధాన కార్యదర్శి సుదర్శన్, మేడ్చల్ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భాస్కర్ యాదవ్, డబిల్ పూర్ సొసైటీ ఛైర్మన్ సురేస్ రెడ్డి, డబిల్ పూర్ మాజీ సర్పంచ్ రాజమల్లారెడ్డి, నాయకులు కరుణాకర్, నిఖితరెడ్డి, విష్ణుచారి, జీవన్ తదితరులు పాల్గొన్నారు.

## శిల్పారామంలో అలరించిన భరతనాట్య ప్రదర్శన



**ఉప్పల్, ఏప్రిల్ 29 (నిఘా న్యూస్):** ఉప్పల్ మినీ శిల్పారామంలో మంగళవారం ప్రపంచ నృత్య దినోత్సవం సందర్బంగా రమాదేవి శిష్య బృందం భరతనాట్య ప్రదర్శనలో పుష్పాంజలి, జతిస్వరం, మల్లరి, కొండలలో నెలకొన్న, మైసూర్ జతి, కృష్ణ అష్టకం, గజవదనం, నర్తన గణపతిమ్, నటేశ కౌతం, కంజదళయాదాక్షి, తిల్లాన అంశాలను శరణ్య, కాశ్వీ, ఇషాన్వి, రిధి రావు, సోమశ్రీ, ధన్విక, మిహిర, ప్రయేక్ష, రియన్షి, కార్తీక, శ్రీకరీ, సాత్విక, వైష్ణవి, మోక్షిత, లహరి, శివాని, అనికా మొదలైన వారు ప్రదర్శించారు.

## వేసవి క్రీడా శిక్షణ శిబిరం



**నాగార్జునసాగర్, ఏప్రిల్ 29 (నిఘా న్యూస్):** మే ఒకటవ తేదీ నుండి జూన్ 10వ తారీఖు వరకు నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీలో హిల్ కాలనీ లో గల సెయింట్ జోసెఫ్ హై స్కూల్ నందు బాస్కెట్ బాల్, నెట్ బాల్, అథ్లెటిక్స్ లలో వేసవి క్రీడా శిక్షణ శిబిరం ప్రారంభం కానుంది ఈ వేసవి క్రీడా శిక్షణ శిబిరాన్ని అన్ని పాఠశాలలో చదివే విద్యార్థులు వినియోగించగలరని, ఇట్టి క్రీడకు వచ్చే క్రీడాకారులు తప్పనిసరిగా ఆధార్ కార్డు జిరాక్స్, పాస్పోర్ట్ సైజ్ ఫోటో తీసుకొని రాగలరనీ, సమయం ఉదయం 6 గంటల నుండి 8.30 గంటల వరకు సాయంత్రం 5 గంటల నుండి 7 గంటల వరకు రావాలని నిర్వాహకులు వేసవి క్రీడ శిబిరానికి సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 9160494743.

## గ్రీన్ సిటీ కాలనీ అధ్యక్షుడిగా పొట్టోళ్ళ శ్రవణ్ కుమార్ గౌడ్



**బోడుప్పల్, ఏప్రిల్ 29 (నిఘా న్యూస్):** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 4వ డివిజన్ గ్రీన్ సిటీ కాలనీ వెల్ఫేర్ అసోషియేషన్ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైంది.గ్రీన్ సిటీ కాలనీ వెల్ఫేర్ అసోషియేషన్ అధ్యక్షుడిగా,పొట్టోళ్ళ శ్రవణ్ కుమార్ గౌడ్,ప్రధాన కార్యదర్శి,బోడ మల్లేశం, కోశాధికారి,గూడూరు శ్రీనివాస్ రెడ్డి,గౌరవ అధ్యక్షులు, చిన్నం బీరప్ప, చామల బిక్షం రెడ్డి,కార్యనిర్వాక అధ్యక్షులు,ఎడవల్లి భాస్కర్, ఉపాధ్యక్షులు, కాసర్ల రామాంజనేయులు, అప్పిడి వెంకటరెడ్డి, ,సంయుక్త కార్యదర్శులు, దాసు సురేష్ చత్రపతి దినేష్ గౌడ్,రాపోలు ఎల్లేష్,ఇరుముల మల్లారెడ్డి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షులు పొట్టోళ్ళ శ్రవణ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ కాలనీ అభివృద్ధికి తమ శాయశక్తులా కృషి చేస్తామని,కాలనీలోని ప్రతి ఒక్కరినీ కలుపుకుపోతూ సమస్యలను పరిష్కరిస్తానని, బోడుప్పల్ లోని ఇతర కాలనీలకు ఆదర్శంగా నిలిచేలా గ్రీన్ సిటీ కాలనీని తీర్చిదిద్దుతానని అన్నారు. తమ ఎన్నికకు సహకరించిన కాలనీ వాసులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి అందజేత



**మేడ్చల్, ఏప్రిల్ 29 (నిఘా న్యూస్):** మేడ్చల్ మండలం రాజ బొల్లారం తండా కు చెందిన దిరావత్ సక్కుబాయికి మంజూరైన రూ. 49,500 చెక్కును మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారునికి చెక్కును అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి మాలోత్ అంకిత రవి నాయక్, గుగులోత్ రాజేందర్ నాయక్, దిరావత్ బాలరాజ్ నాయక్, మండల అధ్యక్షులు దయానంద్ యాదవ్, ప్రధాన కార్యదర్శి సుదర్శన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భాస్కర్ యాదవ్, మండల యూత్ ప్రెసిడెంట్ హరత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



నంద్యాల పార్లమెంట్ నియోజకవర్గంలోని జానాలగూడెంలో విద్యుత్ సరఫరాను స్విచ్ నొక్కి ప్రారంభించిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, జిల్లా విద్యుత్ ఎస్.ఈ,ఆర్.డి.ఓలు.

*-నంద్యాల, ఏప్రిల్ 29 (నిఘా న్యూస్):*

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్

**సిద్దిపేట, ఏప్రిల్ 29 (నిఘా న్యూస్):** సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం ములుగు మండలంలోని వంటిమామిడి వ్యవసాయ మార్కెట్ కమిటీనీ మంగళవారం సిద్దిపేట జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి, మార్కెట్ కమిటీ చైర్మన్ బి.విజయమోహన్ తో కలిసి క్షేత్రస్థాయిలో సందర్శించారు. ప్రతిరోజు మార్కెట్ ఉదయం 4:30 గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం 1:00 గంటవరకు కొనసాగించాలని కోరారు. ఇతర సమయంలో పలు ప్రాంతాల నుంచి కూరగాయలు అమ్ముకునే రైతులకు సులువుగా ఉంటుందని అన్నారు. అంతేకాకుండా వివిధ ప్రాంతాల నుండి కూరగాయలు కొనుగోలు చేసే వ్యాపారస్తులకు పార్కింగ్ వెసులుబాటుకు ఇబ్బంది కలుగకుండా ఉంటుందని అన్నారు. అనంతరం అక్కడి నుండి కొమురవెల్లి, చేర్యాల, మండలాలకు చేరుకొని మరిముచ్చాల, తాడురూ గ్రామాలల్లో వరిదాన్యం కొనుగోలు కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సన్న వడ్ల కి అధిక ప్రాధాన్యత నీస్తూ బోనస్ కూడా ప్రకటించినందున రైతులు ఎవరుకూడా పండించిన సన్నాలను దళారుల చేతికి వెళ్లకుండా ప్రభుత్వం ప్రత్యేక వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసింది. కనుక రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రలల్లో అమ్మినట్లయితే మద్దతు ధరతో పాటు బోనస్ సైతం పొందుతారని తెలిపారు. ఈ కేంద్రంలల్లో తేమ శాతం రాగానే లోడ్ చెయ్యాలని సూచించారు. మిల్లర్ సైడ్ నుండి ఎలాంటి ఇబ్బందులు ఉన్న అధికారుల దృష్టికి తీసుకు రావాలని తెలిపారు. ధాన్యం తూకంలో



ఎలాంటి పొరపాట్లు తావివ్వకుండా, తాలు తీసే యంత్రంలో క్లీనింగ్ చేశాకే లోడ్ చెయ్యాలని ఆదేశించారు. కొనుగోలు సెంటర్ల వద్ద గన్ని బ్యాగ్ లు, సుతిల్ ధారాలు, వేయింగ్ మిషన్స్ తొ పాటు, వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని రైతులకు, హమాలి కూలీలకు తాగునీటి వసతితొ పాటు ఇతర అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. వారి వెంట జిల్లా మార్కెటింగ్ అధికారి నాగరాజు, మరియు మార్కెట్ కార్యదర్శి బి.రేవంత్, ఏపీఎంలు, సెంటర్ సిబ్బంది, రైతులు తదితరులు ఉన్నారు.

# సైనస్ సర్జరీకి మన మోత్కూర్ వాట్సాప్ గ్రూప్ చేయూత



**మోత్కూర్, ఏప్రిల్ 29 (నిఘా న్యూస్):** మండలంలోని పనకబండ గ్రామానికి చెందిన పొన్నెబోయిన సాయి తేజ్ ఇటీవల సైనస్ సమస్యతో బాధపడుతూ సర్జరీ నిర్వహించగా,ఆ సర్జరీ కాస్త ఫెయిల్ కావడంతో ఆ నిరుపేద కుటుంబం ఆర్థిక ఇబ్బందులు పడుతుంది.స్పందించిన వాట్సాప్ గ్రూప్ దాతలు,సభ్యులు అందించిన రూ.19 వేల చెక్కును మంగళవారం బాధితుని తండ్రి కృష్ణ కి స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా వాట్సాప్ గ్రూప్ ప్రతినిదులు మాట్లాడుతూ మన మోత్కూర్ వాట్సాప్ గ్రూప్ 150 కుటుంబాలకు పైగా ఆర్థికంగా చేయూతను అందించడం అభినందనీయమన్నారు. సామాజిక సేవా రంగాల్లో వాట్సాప్ గ్రూప్ ను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా నాయకులు అవిశెట్టి అవిలిమల్లు,మాజీ మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు గణగాని నర్సింహా,మార్కెట్ డైరెక్టర్ ఎండి సమీర్,వాట్సప్ గ్రూప్ ప్రతినిధులు ధబ్బేటి సోంబాబు,కారుపోతుల వెంకన్న,గాదే వెంకటేశ్వర్లు, ఇండ్ల రాంప్రసాద్, మొరిగాల శ్రీనివాస్, కోమటి జనార్ధన్, కడమంచి రమేష్, మురారి శెట్టి శ్రీనివాస్, పురుగుల నర్సింహా, మెంట నగేష్, కురుమిళ్ళ రాములు, నిమ్మల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి అధ్యక్షుడి ఎంపికపై నిరసనల వెల్లువ



- పోటీలో ఉన్న నేతలను కాదని వేరొకరికి పదవిని కట్టబెట్టిన అధిష్టాన వర్గం
- అధిష్టాన వర్గం ఏకపక్ష నిర్ణయంపై పార్టీ శ్రేణుల అభ్యంతరం

**అంబర్ పేట్, ఏప్రిల్ 29 (నిఘా న్యూస్):** బాగ్ అంబర్ పేట్ డివిజన్ బిజెపి అధ్యక్ష పదవి కోసం పోటీ పడిన నేతలకు కాకుండా పోటీలో లేని నేతకు డివిజన్ అధ్యక్ష పదవిని కట్టబెట్టడం పట్ల సర్వత్ర నిరసనలు వ్యక్తం అవుతున్నాయి. బిజెపి అధిష్టాన వర్గం డివిజన్ నాయకులు కార్యకర్తలు అభిప్రాయం తెలుసుకోకుండా ఏకపక్షంగా డివిజన్ అధ్యక్షుడిని ఎన్నుకోవడం పార్టీ శ్రేణులకు మింగుడు పడడం లేదు. ఈ డివిజన్ అధ్యక్ష పదవి ఎన్నికపై గత రెండు నెలలుగా ఉత్కంఠ నెలకొంది. సంస్థాగత ఎన్నికల్లో భాగంగా అంబర్ పేట నియోజకవర్గంలోని అంబర్ పేట, గోల్నాక, నల్లకుంట, కాచిగూడ నాలుగు డివిజన్లకు పార్టీ అధ్యక్షులను అధిష్టాన వర్గం ముందుగానే ప్రకటించింది. అయితే బాగ్ అంబర్ పేట్ డివిజన్ అధ్యక్షుడిని మాత్రం ఎంపిక చేయకుండా వాయిదా వేసింది. ఈ డివిజన్ అధ్యక్ష పదవి కోసం బిజెపి సెంట్రల్ జిల్లా ఐటీ విభాగం జాయింట్ కన్వీనర్ విజయ్ శేఖర్, డివిజన్ ప్రధాన కార్యదర్శి ఎడెల్లి భాస్కర్ లు పోటీపడ్డారు. అయితే డివిజన్ కు చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తల సంపూర్ణ మద్దతు విజయ్ శేఖర్ లభించింది. ఈ నేపథ్యంలో పార్టీ అధిష్టాన వర్గం విజయ్ శేఖర్ ను అధ్యక్ష పదవిలో నియమిస్తుందని పార్టీ కార్యకర్తలు ఆశించారు. దీనిపై పత్రికల్లో సైతం వార్తలు వచ్చాయి. తీరా చూస్తే పార్టీ అధిష్టాన వర్గం పోటీలో ఉన్న విజయ్ శేఖర్, ఎడెల్లి భాస్కర్ ల ను పక్కనపెట్టి సెంట్రల్ జిల్లా బీజేవైఎం ఉపాధ్యక్షుడు నాగరాజు చారిని నియమించింది. దీనిపై సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు లంకల దీపక్ రెడ్డి మంగళవారం అధికారికంగా ప్రకటన విడుదల చేశారు. డివిజన్ పార్టీ సీనియర్ నేతల, కార్యకర్తల అభిప్రాయం తీసుకోకుండా పోటీలో లేని నేతను అధిష్టాన వర్గం ఏకపక్షంగా అధ్యక్షుడి నియమించడం పట్ల పార్టీ శ్రేణులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. ఇదిలా ఉండగా డివిజన్ నాయకులు, కార్యకర్తల మద్దతు ఉన్న విజయ్ శేఖర్ కు అధ్యక్ష పదవి దక్కకుండా ఓ సెంట్రల్ జిల్లా నేత చక్రం తిప్పినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. విజయ శేఖర్ మీడియాకు డబ్బులు ఇచ్చి వార్తలు రాయించుకున్నట్లు సదరు నేత దుష్ప్రచారం చేసి ఆయనకు అధ్యక్ష పదవి రాకుండా అడ్డు పుల్ల వేసినట్లు తెలిసింది.

# మే 20న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి





## అఖిల పక్ష కార్మిక సంఘాల సమావేశం పిలుపు

**ఖమ్మం, ఏప్రిల్ 29 (నిఘా న్యూస్):** దశాబ్దాల తరబడి పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసే నాలుగు లేబర్ కోడ్లను కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిందని ఈ చర్యను నిరసిస్తూ మే 20న జరిగే దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని ప్రజలకు అఖిల పక్ష కార్మిక సంఘాల సంయుక్త సమావేశం పిలుపునిచ్చింది. మంచికంటి భవన్లో అఖిలపక్ష కార్మిక సంఘాల జిల్లా స్థాయి సంయుక్త సమావేశం మంగళవారం జరిగింది.సమావేశానికి ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి శింగు నర్సింహారావు, సిఐటియు రాష్ట్ర కార్యదర్శి జే.వెంకటేష్, టియుసిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సూర్యం, ఐఎన్టియుసి రాష్ట్ర నాయకులు -పాల్వంచ కృష్ణ, ఐఎన్టియు ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, కె.రాంసింగ్ లు హాజరయ్యారు.ఈ సమావేశంలో కార్మిక సంఘాల నేతలు మాట్లాడుతూ, కార్మికులకు సంబంధించి ఏ చట్టాన్ని కార్మికుల పట్ల అభిమానంతోనో, వారి బాధలు గమనించో ఏ ప్రభుత్వం చేయలేదని భారతదేశ కార్మిక వర్గం అనుభవిస్తున్న ప్రతి హక్కు వెనక దశాబ్దాల పోరాటం దాగి ఉందన్నారు. అనేక త్యాగాలు, పోరాటాలతో సాధించుకున్న హక్కులను మోడీ ప్రభుత్వం కాలరాసేందుకు సిద్ధమైందన్నారు. మోడీ యాజమాన్యాల లేదా శ్రమ దోపిడీదారుల పక్షాన పని చేస్తున్నారని కార్మిక సంఘాల నేతలు ఆరోపించారు. కార్మిక చట్టాలను పకడ్బందీగా అమలు చేయకుండా ఉన్న చట్టాలను తొలగించి కార్మికులకు పని భద్రత లేకుండా చేస్తున్నారని వారు ఆరోపించారు. దశాబ్ద కాలంలో మోడీ ప్రభుత్వం సంఘటిత అసంఘటిత కార్మికుల కోసం ఖర్చు చేసిన మొత్తం లక్ష కోట్లు కూడా లేదని కాని కార్పొరేట్ సంస్థల కోసం రూ.16.53 లక్షల కోట్లా రుణాలను మాఫీ చేశారని వారు తెలిపారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం పెరిగిన ధరలు, జీవన వ్యయాన్ని దృష్టిలో ఉంచుకుని కనీస వేతనాన్ని పెంచాల్సింది పోయి తగ్గించిందన్నారు. రోజుకు రూ.70లకు కనీస వేతనాన్ని కుదించడం కార్మికుల పట్ల కక్ష సాధింపు చర్యగా వారు అభివర్ణించారు. ప్రభుత్వ వైఖరికి నిరసనగా జరిగే ఈ సమ్మెకు అన్ని వర్గాల ప్రజలు మద్దతునివ్వాలని సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు గాదె లక్ష్మి నారాయణ, నరాల నరేష్ నాయుడు (ఐఎన్టియుసి), విష్ణువర్దన్ (సిఐటియు). ఎ.వెంకటరెడ్డి, ఐ.వెంకన్న అధ్యక్షత వహించగా -ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు, సిఐటియు కార్యదర్శి కళ్యాణం వెంకటేశ్వరరావు, టియుసిఐ జిల్లా కార్యదర్శి జి.రామయ్య,ఐఎన్టియుసి రాష్ట్ర నాయకులు నీలం రాజేష్, ఐఎన్టియు నాయకులు గుగులోత్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రానికి ఐకానిక్ సిటీగా మారనున్న ఫ్యూచర్ సిటీ: కెఎల్ఆర్



**మహేశ్వరం, ఏప్రిల్ 29(నిఘా న్యూస్):** రాష్ట్రానికే ఐకానిక్ సిటీగా ఫ్యూచర్ సిటీ మారనుందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. ఆయన తన కార్యాలయంలో ఫ్యూచర్ సిటీకి సంబంధించిన మ్యాప్ ని పరిశీలించారు. 300 ఫీట్ల రోడ్ సహా కంపెనీలు వచ్చే ప్రాంతాలను గుర్తించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహేశ్వరం మహానగరం మారే క్రమంలో రోడ్ల విస్తరణ, డ్రైనేజీ, కంపెనీలు స్థాపించే ప్రాంతాల్లో దగ్గర ఉన్న గ్రామాలకు ఎంతో మేలు జరగనుందని చెప్పారు. ఇప్పటికే భూముల విలువలు భారీగా పెరిగాయని, భవిష్యత్ లో కోకాపేటను మించనున్న అనువైనం ప్రాంతంగా కందుకూరు, మహేశ్వరం మారనుందని కేఎల్ఆర్ అన్నారు.ఫ్యూచర్ సిటీ డెవలప్ మెంట్ అథారిటీ ఛైర్మన్ గా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టి ప్రపంచ స్థాయి సంస్థలను రప్పిస్తున్నారని కిచ్చెన్న గుర్తు చేశారు. ఐటీశాఖ మంత్రి, రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబు సైతం ఫ్యూచర్ సిటీ పనులు పరిశీలిస్తూ అధికారులకు దిశా నిర్దేశం చేస్తున్నారని లక్ష్మారెడ్డి తెలిపారు. ఇప్పటికే స్కిల్ యూనివర్శిటీ పనులు శరవేగంగా నడుస్తున్నాయని కేఎల్ఆర్ గుర్తు చేశారు. భవిష్యత్ అవసరాల దృష్ట్యా పెద్ద రోడ్లు, మౌలిక వసతుల కల్పన జరుగుతుందన్నారు.

## బోనకల్ ఎస్ హెచ్ ఓగా పి.వెంకన్న





**బోనకల్, ఏప్రిల్ 29(నిఘా న్యూస్):** బోనకల్ నూతన ఎస్ హెచ్ ఓ గా పి.వెంకన్న మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు ఎలాంటి సమస్యలు ఉన్న నేరుగా తనను సంప్రదించవచ్చని చెప్పారు.చట్ట విరుద్ధంగా కార్యకలాపాలు నిర్వహించేవారి సమాచారం తనకు అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఖమ్మం ట్రాఫిక్ ఎస్ఐగా విధులు నిర్వహిస్తూ బదిలీపై వచ్చినట్లు తెలిపారు. విధినిర్వహణలో సిబ్బంది అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని అన్నారు.

## ప్రమాదంలో గాయపడిన శేఖర్ గుప్తాకు సాయం



**బాలాపూర్, ఏప్రిల్ 29 (నిఘా న్యూస్):** బైక్ ప్రమాదంలో కాలు ఫ్రాక్చరై ప్రవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మీర్పేట్ కార్పొరేషన్ రాఘవేంద్ర నగర్ కు చెందిన దామెర శేఖర్ గుప్తా కు మీర్పేట్ కార్పోరేషన్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు మంచన ప్రేమ్ కుమార్ గుప్తా మాట్లాడుతూ సంఘం లో క్రియాశీలకంగా పని చేస్తూ, చిరు వ్యాపారాలు చేస్తున్న శేఖర్ గుప్తా ప్రమాదానికి గురికావడం, ఆసుపత్రి ఖర్చు సుమారు ఆరు లక్షల దాకా అవుతుందని, దానికి సంఘం తరపున, దాతల సహాయంతో సుమారు యాభై రెండు వేల ఆర్థిక సహాయం బాధితుని కుటుంబ సభ్యులకు అందించినట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## అప్పన్న స్వామి.. చందనోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్



**విశాఖపట్నం, ఏప్రిల్ 29 (నిఘా న్యూస్):** సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారి చందనోత్సవం ఏర్పాట్లను విశాఖ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంద్ర ప్రసాద్ మంగళవారం పరిశీలించారు. జాయింట్ కలెక్టర్ కే.మయూర్ అశోక్ భీమిలి ఆర్డిఓ సంగీత్ మాధుర్ ఇతర అధికారులతో కలిసి ఏర్పాట్లను సమీక్షించిన కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఏర్పాట్లపై అవగాహన కోసం నిర్వహించిన డ్రైవ్ లో అధికారులు పాల్గొన్నారు.

## ఇంద్రమ్మ ఇళ్ల లబ్దిదారుల వెరిఫికేషన్ పరిశీలించిన అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తా





**మేడ్చల్, ఏప్రిల్ 29 (నిఘా న్యూస్):** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తా మంగళవారం మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరమ్మ ఇండ్ల వెరిఫికేషన్ క్షేత్ర పరిశీలన కోసం 19వ వార్డు, గిర్మాపూర్ (9వ వార్డు) లో జరుగుతున్న ఫీల్డ్ వెరిఫికేషన్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మే 1వ తేది లోగా వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తి చేసి, అర్హులతో కూడిన జాబితాను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, ఫీల్డ్ ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సనాతన ధర్మాన్ని కాపాడుకుందాం

### సాయి సేవా సమితి అధ్యక్షురాలు డా.పూర్ణశాంతి గుప్తా



**బాలాపూర్, ఏప్రిల్ 29 (నిఘా న్యూస్):** విశ్వశాంతిని కోరుకునే సనాతన ధర్మాన్ని కాపాడుకోవడం ప్రతి భారతీయునిపై ఉందని శ్రీ సాయి శాంతి సాయి సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షురాలు డా.ఎర్రం పూర్ణశాంతి గుప్తా అన్నారు. శ్రీలంక పర్యటనలో ఉన్న వారు అమావాస్య సందర్భంగా కొలంబోలోని తేయాకు తోటలో పనిచేసే మహిళా కార్మికులకు సంస్థ ఆధ్వర్యంలో చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు కాశ్మీర్ లోని పహేల్గాంలో ఉగ్రవాదుల దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని కోరుకున్నారు. శాంతియుతంగా ఉన్న కాశ్మీర్లో ఉగ్రవాదులను అణచివేయాలని కోరారు. కాసనగట్టు రాజశేఖర్ ఆధ్వర్యంలో వెళ్ళిన ఈ పర్యటనలో భాగంగా శ్రీలంకలోని ప్రముఖ దేవాలయాలలో పూజలు, హోమాలు నిర్వహించినట్లుగా తెలిపారు. భవిష్యత్తులో విదేశాలలో కూడా తమ సంస్థ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లుగా తెలిపారు.

## పీర్జాదిగూడలో పూడికతీత పనులు ప్రారంభం



**మేడిపల్లి, ఏప్రిల్ 29 (నిఘా న్యూస్):** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వివిధ కాలనీల్లో వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని డ్రైనేజీ వ్యవస్థను పటిష్టంగా ఉంచేందుకు అధికారులు బకెట్ క్లీనింగ్ ద్వారా శుభ్రత పనులు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అసౌకర్యం కలగకుండా ముందస్తుగా చర్యలు తీసుకుంటున్న మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ త్రిలేశ్వర్ రావుకు, అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల అవసరాలను ముందుగానే అర్థం చేసుకుని చర్యలు తీసుకోవడం అభినందనీయం అన్నారు. ఇది ప్రజాసేవకు నిజమైన ఉదాహరణ అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డి ఈ సాయినాథ్ గౌడ్, వర్క్ ఇన్స్పెక్టర్ లింగస్వామి, ఇతర సిబ్బంది, కాలనీ ప్రజలు సతయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైల మల్లన్న నెలరోజుల హుండీ నాలుగు కోట్లు





**శ్రీశైలం, ఏప్రిల్ 29 (నిఘా న్యూస్):** శ్రీశైల మహా క్షేత్రంలో మల్లన్న ఉండి ఆదాయాన్ని మంగళవారం జరిగిన హుండీల లెక్కింపు ద్వారా నాలుగు కోట్లు ఆదాయం వచ్చినట్లు దేవస్థానా అధికారులు తెలిపారు.దేవస్థానానికి రూ.3,61,42,016/- నగదు రాబడిగా లభించింది.కాగా ఈ హుండీల రాబడిని భక్తులు గత 28 రోజులలో (01.04.2025 నుండి 28.04.2025 వరకు) సమర్పించడం జరిగింది.అలాగే ఈ హుండీలో 105 గ్రాముల 400 మిల్లీగ్రాముల బంగారు, 4 కేజీల 860 గ్రాముల వెండి లభించాయి.అదేవిధంగా 644 యుఎస్ఏ డాలర్లు, 50 సౌదీ అరేబియా రియాల్స్, 1- కువైట్ దినార్, 115- యుఏఈ దిర్హామ్స్, 670 యుకే పౌండ్సు, 54 - సింగపూర్ డాలర్లు, 25-కెనడా డాలర్లు, 40, సౌత్ ఆఫ్రికా రాండ్స్, 5 - ఘనా సీడీస్, 2000- సెంట్రల్ ఆఫ్రికా ఫ్రాంక్స్, 100- ఓమన్ బైసా మొదలైన విదేశీ కరెన్సీ కూడా ఈ హుండీల లెక్కింపులో లభించాయి. పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీసీ కెమెరాల నిఘాతో ఈ లెక్కింపును చేపట్టడం జరిగింది.ఈ హుండీల లెక్కింపులో కార్య నిర్వహణాధికారి యం.శ్రీనివాసరావు, డిప్యూటీ కార్య నిర్వహణాధికారిణి ఆర్.రమణమ్మ, పలు విభాగాల యూనిట్ అధికారులు, పర్యవేక్షకులు, సిబ్బంది, శివసేవకులు తదితరులు పాల్గొన్నారు.

## కరాటే జూడో వేసవి శిక్షణ శిబిరం



**మోత్కూరు, ఏప్రిల్ 29 (నిఘా న్యూస్):** స్టాండర్డ్ షిటూరియో ఇంటర్నేషనల్ కరాటే,యాదాద్రి జిల్లా జూడో అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ స్కూల్ ఆవరణలో కరాటే,జూడో నాంచాక్, జిమ్నాస్టిక్ వేసవి శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నామని మంగళవారం సీనియర్ కరాటే మాస్టర్ జూడో కోచ్ అన్నెపు వెంకట్ తెలిపారు.ఆయన మాట్లాడుతూ మే 1 నుండి జూన్ 15వ తేదీ వరకు నిర్వహిస్తామని అన్నారు. ప్రతిరోజు ఉదయం గం.6 ల నుండి గం.7:30 ల వరకు నిర్వహిస్తామన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థిని విద్యార్థులు,యువతీ యువకులు ఫిజికల్ ఫిట్నెస్ పెంచుకొనే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఆరు సం.రాల వయసు నుండి ఎవరైనా నేర్చుకోవచ్చునని అన్నారు. ఆసక్తి ఉన్నవారు 9949536393 నెంబర్ కు సంప్రదించలన్నారు.

## మేడేను జయప్రదం చేయండి: ఐఎఫ్టియు



**ఇల్లందు, ఏప్రిల్ 29 (నిఘా న్యూస్):** కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా 139వ మేడేను వాడవాడన నిర్వహించాలని ఐఎఫ్టియు అనుబంధ తెలంగాణ ప్రగతిశీల ఆటో అండ్ మోటార్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శులు తోడేటి నాగేశ్వరరావు, ఎండి.రాసుద్దీన్, పిలుపునిచ్చారు. ఇల్లెందు సి.ఎస్.పి.కొల్ ట్రాన్స్పోర్ట్ కార్మికుల వద్ద పోస్టర్లను ఆవిష్కరించి, కరపత్రాలను పంచి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో పాల్గొని మాట్లాడుతూ. ప్రభుత్వ రంగ పరిశ్రమల అమ్మకాలను నిలిపివేయాలని,కనీస వేతనం నెలకు 26వేల రూపాయలు ఇవ్వాలని సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులందరిని పర్మనెంట్ చేయాలని డిమాండ్ చేశారు.మే1న ఇల్లందులో జరుగు ప్రదర్శనలో కార్మికులు సంపూర్ణంగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మోటార్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు డి.మోహన్ రావు,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నరాటి వెంకటేశ్వర్లు, ఐఎఫ్టియు జిల్లా సహాయకార్యదర్శి కొండపల్లి శ్రీనివాస్ నాయకులు మోరె వెంకటేశ్వర్లు,పి.రమేష్, యాకూబ్,బాలు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం మ్యాచర్ను పరిశీలించిన ఏవో అంజలీదేవి



**వలిగొండ, ఏప్రిల్ 29 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో వలిగొండ మార్కెట్ యార్డులో మంగళవారం మండల వ్యవసాయ అధికారి అంజలీదేవి వడ్ల ధాన్యంలో మ్యాచర్ను పరిశీలించారు. గత కొద్దిరోజులుగా వలిగొండ మార్కెట్ యార్డ్ లో ధాన్యం కొనుగోలు వేగవంతంగా జరుగుతున్నాయి దీంతో ఆమె వలిగొండ మార్కెట్ యార్డ్ సందర్శించి మ్యాచర్ను చెక్ చేయడంతో పాటు నాణ్యతతో కూడిన ధాన్యాన్ని విక్రయించాలని రైతులను కోరారు. అదేవిధంగా ప్రతి రైతు తమ ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దని నేరుగా మార్కెట్లకు తరలించి ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధరను పొందాలని ఆమె రైతులను కోరారు ఏవో వెంట ఏ ఈ ఓ శృతి ఇంకా మార్కెట్ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.



**నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు కృష్ణదేవరాయలుకు బెల్లంకొండ మండల టిడిపి బీసీ అధ్యక్షుడు గుంజ గంగారావు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీ నివాసంలో కలిసి బొకే అందించి హృదయపూర్వకంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గుంజ గంగారావు మాట్లాడుతూ ఎంపీలావు శ్రీ కృష్ణదేవరాయలకు ఆ భగవంతుడు సంపూర్ణ ఆయురారోగ్యాలు ఐశ్వర్యం ఆనందాన్ని కలిగించాలని ప్రసాదించాలన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లంకొండ సర్పంచ్ గడ్డిపర్తి జ్యోతి సముద్రం, చంద్రాజుపాలెం టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షుడు ఓర్చు రాంబాబు, జనసేన ప్రెసిడెంట్ ఏసు పాదం, తమ్మిశెట్టి వెంకటగిరి తదితరులు పాల్గొన్నారు.**

*-బెల్లంకొండ, ఏప్రిల్ 29 (నిఘా న్యూస్):*



**తెలంగాణ మ్యారేజ్ బ్యూరో అసోసియేషన్ ఆధ్వర్యంలో శోభా ముదిరాజ్ కు ఉగాది ఉత్తమ మ్యారేజ్ బ్యూరో అవార్డును ఉగాది పురస్కారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, పొట్లకాయల వెంకటేశ్వర్లు ముదిరాజ్,భారత్ రాజ్ ముదిరాజ్, శ్రీనివాస్ ముదిరాజ్ లు పాల్గొని శోభా ముదిరాజ్ ను అభినందించారు.**

*-ముషీరాబాద్, ఏప్రిల్ 29 (నిఘా న్యూస్):*

# బీసీల జీవితాలలో వెలుగులు నింపేందుకు కృషి

### ఆంధ్రప్రదేశ్ యాదవ సంక్షేమ, అభివృద్ధి సంస్థ చైర్మన్ నరసింహ యాదవ్



**తిరుపతి, ఏప్రిల్ 29 (నిఘా న్యూస్):** బీసీలు, యాదవుల జీవితాలలో వెలుగులు నింపే దిశగా ఎన్డీఏ ప్రభుత్వం పని చేస్తుందని ఆంధ్రప్రదేశ్ యాదవ కార్పొరేషన్ చైర్మన్ గొల్ల నరసింహ యాదవ్ అన్నారు. చీరాల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య, నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు పనిచేస్తున్నారని, చీరాల నియోజకవర్గం నందు బీసీ కులాలు యాదవుల అభివృద్ధి కొరకు నా వంతు కృషి చేస్తానని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో మరో సువర్ణాధ్యాయానికి అమరావతి వేదిక కానుంది. మే 2 వ తేదీన ప్రధాన మంత్రివర్యులు నరేంద్ర మోదీ, ఆంధ్రుల కలల రాజధాని అమరావతి నిర్మాణ పనులు పునఃప్రారంభం కానున్నాయి. నా రాష్ట్రం ఆంధ్రప్రదేశ్, నా రాజధాని అమరావతి నినాదంతో ప్రతి కుటుంబం నుంచి ఒకరు మోదీ సభకు విచ్చేసి అమరావతి రాజధాని పునర్నిర్మాణ మహోత్సవంలో పాల్గొనాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. బీసీలకు టీడీపీ రక్షణ కవచంగా ఉంది. ఆ వర్గాలకు గుర్తింపు తెచ్చింది నాడు ఎన్టీ రామారావు అయితే, ప్రస్తుతం సీఎం చంద్రబాబు అన్ని రంగాల్లో ప్రాధాన్యమిస్తూ వారి అభివృద్ధికి కృషి చేస్తున్నారు, వైఎస్ రాజశేఖర్ రెడ్డి, వైఎస్ జగన్మోహన్ రెడ్డి బలహీనవర్గాలను ఊచకోత కోశారు. జగన్ 56 కార్పొరేషను పెట్టి పైసా కేటాయించకుండా బీసీలను మోసం చేశారు' అని అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో బీసీలపై దాడులు, హత్యలు జరిగాయి. సీఎం చంద్రబాబు బీసీలకు ప్రాధాన్యమిస్తున్నారు. ప్రస్తుతం ప్రభుత్వంలో 8 మంది బీసీ మంత్రులు ఉన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బడ్జెట్లో బీసీలకు 876 కోట్ల రూపాయలు కేటాయించడం హర్షనీయమన్నారు. బడ్జెట్ లో కేటాయించిన నిధులను ఏబీసీడీఈ గ్రూపులుగా విభజించగా డీ గ్రూపులోని 20 కులాలకు సుమారు 200 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి వెనుకబడిన వర్గాల జీవితాలలో వెలుగు నింపేందుకు కుల వృత్తులను అభివృద్ధి పరచడానికి ఆదరణ పథకం ద్వారా ఆదుకోవడానికి 1000 కోట్లు ఖర్చు చేయడానికి నిర్ణయించడం జరిగిందన్నారు. గత ఏడాది బీసీలకు తొలివిడతగా భారీగా రుణాలు మంజూ చేశారన్నారు. 2025- 26 లో కూడా ఎన్డీఏ ప్రభుత్వం బీసీలు, యాదవుల జీవితాల్లో వెలుగు నింపేందుకు గణనీయమైన నిధులు కేటాయించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏం సి చైర్మన్ కౌతరపు జనార్ధన్, పాపాయిపాలెం గ్రామ పార్టీ అధ్యక్షులు వెంకటరావు, అక్కయ్యపాలెం గ్రామ పార్టీ అధ్యక్షులు రాముడు, చీరాల నగర్ సోమయ్య, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# ఎండల తీవ్రతతో అప్రమత్తం

### జిల్లా వైద్య ఆరోగ్య అధికారి వెంకటరమణ



**వికారాబాద్, ఏప్రిల్ 29 (నిఘా న్యూస్):** ఎండలు రోజుకు రోజు తీవ్రతరం అవుతున్నాయి. కావున జిల్లా పరిధిలోని ప్రజలు ఎండలతో అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ వెంకటరమణ సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధిక ఎండలలో తిరగడం మూలాన వాంతులు, విరేచనాలు, శరీరం నుండి చెమటలు అధికంగా విడుదల కావడం, నీరసంగా ఉండడం, కళ్ళు తిరగడం, తదితర అనారోగ్య లక్షణాలు కనిపించడం జరుగుతుందని తెలిపారు. పైన సూచించిన అనారోగ్య లక్షణాలు కనిపించిన వెంటనే అందుబాటులో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సందర్శించి డాక్టర్లను సంప్రదించి డాక్టర్ల సూచనల ప్రకారం వైద్య సేవలు పొందాలని కోరారు. వడదెబ్బకు గురికాకుండా ఎండలో ప్రయాణం చేయరాదని సూచించారు. ఉదయం సాయంత్రం వేళల్లో ప్రయాణం చేయడం శ్రేయస్కరమని హితవు పలికారు. వడదెబ్బకు గురి కాకుండా ఉదయం సమయంలో పనులు ముగించుకోవడం మంచిదని అన్నారు. ఎండ తీవ్రత అధికం కాకముందే ఇంటికి చేరుకోవాలని హితవు పలికారు. అత్యవసరమైతేనే బయటి ప్రయాణాలు చేయాలని స్పష్టం చేశారు. బయటి ప్రయాణంలో ఉన్నప్పుడు కొబ్బరి నీరు త్రాగడం, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్ తో కలిపినా నీరు త్రాగడం విస్మరించకూడదని గుర్తు చేశారు. దీంతోపాటు నిమ్మరసం త్రాగడం ఉత్తమం అన్నారు. అదేవిధంగా ఎండకు రక్షణగా గొడుగు, తల టోపీ, త్రాగునీటి సీసా వెంబడి తీసుకువెళ్లాలని పేర్కొన్నారు. కాటన్ దుస్తులే ధరించాలన్నారు. ఆరోగ్య సూత్రాలను పాటించి ఎండల బారిన పడకుండా ప్రజలందరూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏ.వో డాక్టర్ ప్రవీణ్ కుమార్, జిల్లా ఆరోగ్య ఉప విస్తరణ అధికారి వి. శ్రీనివాసులు ఉన్నారు.

# ముగ్గురు కూలీల మృతికి కారణమైన భవన యజమాని

- **యజమాని ఆస్తులను సీజ్ చేసి రూ.50 లక్షల చొప్పున నష్ట పరిహారం చెల్లించాలి**
- **సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి**



**తిరుపతి, ఏప్రిల్ 29 (నిఘా న్యూస్):** ముగ్గురు కూలీల మృతికి కారణమైన భవన యజమానిని అరెస్టు చేయాలని అలాగే ఆ యజమాని ఆస్తులను సీజ్ చేసి కూలీలకు ఒక్కొక్కరికి రూ.50 లక్షల చొప్పున నష్టపరిహారం చెల్లించాలి అని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆ ప్రకటనలో డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. మంగళవారం స్థానిక మంగళం సమీపంలోని తిరుమల నగర్ గ్రామ పంచాయతీలో అక్రమంగా నిర్మిస్తున్న 5 అంతస్తుల భవంతి పైనుంచి ప్రమాదవశాత్తు క్రిందపడి మరణించిన ఘటనలో సంబంధిత అధికారుల నిర్లక్ష్యం, యజమాని నేరపూరిత చర్యలు ఉన్నాయని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి ఓ ప్రకటనలో తీవ్రంగా ఆరోపించారు. ముగ్గురు మృతికి కారణమైన భవన యజమాని ఆండాలయ్యను అరెస్టు చేసి జైలుకు పంపాలని, ఆయన ఆస్తులను సీజ్ చేసి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని కోరారు. మరణించిన కూలీల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.50 లక్షల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని కందారపు మురళి ఆ ప్రకటనలో డిమాండ్ చేశారు. పంచాయతీ కార్యదర్శిని సస్పెండ్ చేయడం, ఇఓ పీఆర్డీకి షోకాజ్ నోటీస్ ఇవ్వడంతో సరిపెట్టకుండా, కఠిన చర్యలు సంబంధిత వ్యక్తులపై తీసుకోవాలని మురళి ఆ ప్రకటనలో కోరారు. మంగళం ప్రాంతంలో అక్రమ కట్టడాలు, ఆక్రమణలు విపరీతంగా పెరిగాయని, అధికార పార్టీ నాయకులు, అధికారుల అండదండలతో ఇవి సాగుతున్నాయని ఆరోపించారు. జిం3 అనుమతులు భవన యజమానికి ఉండగా జిం5 నిర్మాణాలు గత కొన్ని నెలలుగా జరుగుతున్నా అధికారులు పట్టించుకోలేదంటే అవినీతి ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చని అన్నారు. వాస్తవంగా తిరుపతి నగరం, తిరుపతి రూరల్, మంగళం, బిటిఆర్ కాలనీ, తిరుమల నగర్, రామచంద్రపురం, చంద్రగిరి తదితర ప్రాంతాలలో పెద్ద సంఖ్యలో బిల్డింగ్ నిర్మాణాలు సాగుతున్నాయని అపార్ట్ మెంట్ల పేరుతో జరుగుతున్న నిర్మాణాలు పెద్ద సంఖ్యలో ఉన్నాయని ఉన్నాయని, ఈ పనుల దగ్గర కూలీలు ప్రమాదానికి గురికాకుండా ముందస్తు చర్యలు ఏవీ లేవని గుర్తు చేశారు. కార్మిక శాఖ, పంచాయతీ, మున్సిపల్, తుడా అధికారులు సంబంధిత వ్యక్తుల పట్ల ఉదాసీనంగా ప్రవర్తిస్తుండటం వల్ల ఇలాంటి ఘటనలు పలుమార్లు జరుగుతున్నాయని గుర్తు చేశారు. తిరుపతి జిల్లాలో భారీ స్థాయిలో జరుగుతున్న నిర్మాణాలపై తనిఖీలు జరపాలని, ముందస్తు చర్యలు, అనుమతులు లేని వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠినంగా వ్యవహరించాలని కందారపు మురళి ఆ ప్రకటనలో కోరారు.

# ఏ ఐ వై ఎఫ్ మహాసభలకు బయలుదేరిన నేతలు



వలిగొండ, ఏప్రిల్ 29(నిఘా న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో అఖిల భారత యువజన సమైక్య ఏఐవైఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా రెండవ మహాసభలు యాదగిరిగుట్టలో జరుగు మహాసభకు బయలుదేరిన ఏఐవైఎఫ్ వలిగొండ మండల సమితి జండా ఊపి ప్రారంభించిన సిపిఐ మండల కార్యదర్శి పోలెపాక యాదయ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశం కోసం ప్రాణార్పణ చేసిన భగత్ సింగ్ రాజ్ గురు సుకుదేవ్ చంద్రశేఖర్ ఆజాద్ అల్లూరి సీతారామరాజు లాంటి అమరవీరుల వార సత్వాన్ని పుణికి పుచ్చుకొని యువజన హక్కుల సాధనకై సామాజిక అభివృద్ధికై పాటుపడుతూ యువజన ఉద్యమాలకు వేదికగా ముందుకు సాగుతుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు మారోజు నరసింహ చారి సుద్దాల సాయికుమార్ ఏఐవైఎఫ్ మాజీ నాయకులు కట్ల యాదగిరి మచ్చ లక్ష్మీనారాయణ నాయకులు మేడి దేవేందర్ నార్కట్పల్లి మచ్చగిరి మామిడికాయల నరేష్ నూకల ఉదయ్ అంతటి రాము చిరబోయిన శంకర్ రచ్చ శివరాజ్ బొడ్డు గౌతం కందుకూరి సాయి తేజ బాలగోని మచ్చగిరి ప్రశాంత్ చారి తదితరులు పాల్గొన్నారు.

## బండి కుటుంబానికి అండగా కురుమ సంఘం సాయం



**రాజపేట, ఏప్రిల్ 29 (నిఘా న్యూస్):** రాజపేట మండలం మండల కేంద్రంలోని గ్రామానికి చెందిన బండి 40 గొర్రెలు పిడుగుపాటుకు గురై మృతి చెందగా మంగళవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్సీఎగ్గే మల్లేశం కురుమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శ్యామ మల్లేశం రేణిగుంట గ్రామానికి వెళ్లి బండి మల్లె కుటుంబాన్ని పరామర్శించి 50 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం ఎల్లప్పుడూ ఎక్కడ ఎవ్వరికీ ఆపద వచ్చినా అండగా ఉంటుందన్నారు. వృత్తితో పాటు విద్యలో కూడా కురుమ కులస్తులు ముందుకు ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం నాయకులు చేవెళ్ల సంపత్, యాదగిరిగుట్ట మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం కురుమ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ పోలీసులకు వాటర్, జ్యూస్ అందజేత



**అంబర్ పేట, ఏప్రిల్ 29 (నిఘా న్యూస్):** వేసవికాలం ఎర్రటి ఎండలో నడిరోడ్డుపై నిలబడి విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ కానిస్టేబుళ్ల, హెూంగార్డులకు మంగళవారం మధ్యాహ్నం గోల్నాక డివిజన్ బిఆర్ఎస్ నాయకులు చల్లటి నీటిని, జ్యూస్ను, పండ్లను అందజేశారు. డివిజన్ బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలు అంబర్ పేట అలీ కేఫ్, చే నెంబర్, గోల్నాక, తిలక్ నగర్, నల్లకుంట ఫీవర్ హాస్పిటల్ చౌరస్తాలలో విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ కానిస్టేబుళ్లు, హెూంగార్డులకు చల్లటి వాటర్, జ్యూస్ బాటిళ్లను, సంత్ర పనులను, కీర దోసను అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా వేసవికాలం తాము ఎండలో పడుతున్న కష్టాన్ని చూసి స్పందించిన బిఆర్ఎస్ నాయకులకు ట్రాఫిక్ పోలీసులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆర్కే బాబు, రేపాక రాము, సాయి ప్రసాద్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన టాస్క్ ఫోర్స్ సభ్యులు



**శంషాబాద్, ఏప్రిల్ 29 (నిఘా న్యూస్):** టాస్క్ ఫోర్స్ బృందం సభ్యులైన డాక్టర్ జాన్, డాక్టర్ సింధూర తో పాటు బృందం సభ్యులు కలిసి శంషాబాద్ సామాజిక ఆరోగ్య కేంద్రానికి సందర్శించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ దుర్గ లత తో కలిసి ఆసుపత్రిలోని వివిధ వైద్య విభాగాలలో కలియ తిరుగుతూ ప్రసూతి వైద్య విభాగంలో గర్భిణీ స్త్రీలకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. నెలలో ప్రసవాలు ఎన్ని జరుగుతున్నాయని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఓ.పి వైద్య విభాగంలో రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. డాక్టర్లు, వైద్య సిబ్బంది సమయపాలన పాటిస్తున్నారా లేరా అనే విషయంపై చర్చించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ దుర్గ లతా ఆధ్వర్యంలో ఆసుపత్రి పరిపాలన విభాగంతో పాటు, రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందుతున్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు, వైద్య సిబ్బంది ఉన్నారు.

# గడపగడపకు జై బాబు, జై భీమ్, జై సంవిదాన్ నినాదం



కాచిగూడ ట్రాఫిక్ ఎస్ఐగా పదవి విరమణ పొందిన మహమ్మద్ అబ్దుల్ గఫార్ ను అధికారులు సిబ్బంది ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ట్రాఫిక్ ఏ సి పి సంపత్ కుమార్ ఆధ్వర్యంలో ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, సిబ్బంది గఫర్లు సన్మానించి మెమొంటోను అందజేశారు.

– అంబర్‌పేట, ఏప్రిల్ 29 (నిఘా న్యూస్):



ఆత్మకూరు ఎం మండలం పల్లెపాడు గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన గజ్జెల్లి లావణ్య, కీర్తిశేషులు నరసింహులు కూతురు వివాహానికి ఆహ్వాన పత్రిక బీర్ల అనితకు అందజేశారు. ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే సతీమణి, బీర్ల ఫౌండేషన్ చైర్మన్, బీర్ల అనిత ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పల్లె పహాడ్, గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

– ఆలేరు ఏప్రిల్ 29 (నిఘా న్యూస్)





మోటకొండూరు మండలం కాటేపల్లి వద్ద ప్రీమియర్ ఎక్స్ప్లోజింగ్ కంపెనీలో బాంబు బ్లాస్ట్ అయింది. కంపెనీలో పనిచేస్తున్న సిబ్బంది పలుగురికి తీవ్ర గాయాలయిన తగాత్రులను సమీపంలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ఒకరి పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్ కు తరలించారు. ప్రమాదంలో ఎంతమందికి గాయాలైనది వివరాలు తెలియాల్సి ఉంది.

– మోట కొండూరు, ఏప్రిల్ 29 (నిఘా న్యూస్):

## కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే బలం : బీర్ల



**ఆలేరు, ఏప్రిల్ 29 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని బైపాస్ రోడ్ లో గల దీప్తి హోటల్లో జిల్లా స్థాయి కాంగ్రెస్ పార్టీ క్రియాశీల సమావేశాన్ని యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అండేం సంజీవరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి బలమైన శక్తిగా ఉండాలంటే కార్యకర్తలు బలమని అన్నారు ప్రతి సైనికుల పనిచేయాలని పనిచేసే వారికే పదవులు దక్కుతాయని అన్నారు. రాబోయే స్థానిక సంస్థ ఎన్నికలలో పార్టీ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని, తీసుకొని గ్రామీణ ప్రాంతాలలో పార్టీని దృష్టిని ముందుకెళ్లాలని ఎలాంటి విభేదాల్లోకుండా కలిసికట్టుగా పనిచేయాలని కార్యకర్తల సమావేశంలో పిలుపునిచ్చిన బీర్ల ఐలయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో బోనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి బోనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి తుంగతుర్తి ఎమ్మెల్యే మందల సామెల్ టిపిసిసి కార్యదర్శి జనగాంపల్లి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కష్టకాలంలో పార్టీకి పనిచేసిన వారికే ప్రాధాన్యత
### వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి






**పెబ్బేరు, ఏప్రిల్ 29 (నిఘా న్యూస్):** మహాత్మా గాంధీ అహింసవాదాన్ని అంబేద్కర్ ఆశయ సాధనను రాజ్యాంగ పీఠికను పరిరక్షించుకునే అవసరం ఎంతైనా ఉందని భావించి కాంగ్రెస్ పార్టీ చేపట్టిన జై బాపు, జై భీమ్, జై సంవిదాన్ కార్యక్రమం గడపగడపకు తీసుకెళ్లి ప్రజలను చైతన్యవంతం చేయాల్సిన అవసరం ఎంతో ఉందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం వనపర్తి పట్టణంలోని ఆర్.జి.గార్డెన్ లో నిర్వహించిన జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ కార్యక్రమానికి ఎమ్మెల్యే మేఘారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.పార్లమెంట్ సాక్షిగా జై భీమ్ అన్న పదాన్ని అవమానపరుస్తూ భారతీయ జనతా పార్టీ నాయకులు చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ...రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని భావించిన కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వం జై బాబు,జై భీమ్,జై సంవిధాన్ కార్యక్రమాన్ని చేపట్టిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.జై బాబు,జై భీమ్, జై సంవిధాన్ రాష్ట్ర సమన్వయకర్త కీర్తిశేషులు గద్దర్ కూతురు వెన్నెలమ్మ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి తీసుకు వెళ్లాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఎమ్మెల్యే సూచించారు.కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన వారికే ప్రాధాన్యత ఉంటుందని ఎవరు ఎలాంటి నిరాశ నిస్పృహాలకు లోను కాకూడదని ఎమ్మెల్యే సూచించారు.కుటుంబ పార్టీలో ఉన్న చిన్న చిన్న సమస్యలు వస్తుంటాయి పోతుంటాయి కానీ కాంగ్రెస్ పార్టీ కుటుంబం అంతా ఒక్కటేనని ఆయన పేర్కొన్నారు.సోషల్ మీడియా వేదికగా కాంగ్రెస్ పార్టీపై విషప్రచారం చేసే వారికి బుద్ధి చెబుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ప్రతి పథకాలను ఇంటింటికి చేరవెయ్యాలని ఎమ్మెల్యే సూచించారు.విద్యాపరంగా, వైద్యం పరంగా, సాగునీటిపరంగా, తాగునీటిపరంగా, వ్యవసాయపరంగా రుణమాఫీ, రైతు భరోసా, రైతు బోనస్, రోడ్ల నిర్మాణం పరంగా, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు లాంటి అనేక పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే సూచించారు.ధరణి పోర్టల్తో అందిన కాడికి భూ కబ్జాలు చేశారని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన భూ భారతి చట్టంతో ప్రతి రైతు సమస్య పరిష్కారం అవుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.వనపర్తి నియోజకవర్గంలో ఒకేరోజు 1000 కోట్ల పనులకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీకారం చుట్టామని మరికొద్ది రోజుల్లోనే మరో వెయ్యి కోట్ల రూపాయల అభివృద్ధి పనులను నియోజకవర్గానికి తీసుకురాబోతున్నామని ఎమ్మెల్యే తెలిపారు.నిరుపేదల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ పార్టీ అహర్నిశలు పనిచేస్తుందని రానున్న కాలంలో కాంగ్రెస్ పార్టీని ప్రతి ఒక్కరు ఆదరించాలని ఆయన కోరారు.అనంతరం సభ ప్రాంగణం నుంచి భగీరథ చౌరస్తా మీదుగా వివేకానంద చౌరస్తా మీదుగా రాజీవ్ గాంధీ చౌరస్తా మీదుగా అంబేద్కర్ చౌరస్తా వరకు వారు జై బాబు, జై భీమ్, జై సంవిదాన్ కార్యక్రమం భారీ ర్యాలీని నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి వారు నివాళులు అర్పించారు. కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి కేశం నాగరాజు,జై బాబు,జై భీమ్, జై సంవిదాన్ కార్యక్రమ సమన్వయకర్త వెన్నెలమ్మ,జాన్ మొహమ్మద్ నసీర్,సంజీవ్ ముదిరాజ్,గౌరీ సతీష్ తో పాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్ వనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, పెబ్బేరు మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమోదిని రెడ్డి,స్థానిక కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్,పీసీసీ సభ్యులు శంకర్ ప్రసాద్,ఓబీసీ జిల్లా అధ్యక్షులు కోట్ల రవి,ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు వెంకటేష్,ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు వాల్య నాయక్, జిల్లా దిశా కమిటీ సభ్యులు శంకర్ నాయక్, ధనలక్ష్మి, వికలాంగుల సంఘం జిల్లా అధ్యక్షులు రమేష్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ పుట్టపాక మహేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు,జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ దేవన్న యాదవ్,సేవాదల్ జిల్లా అధ్యక్షుడు జానకి రాముడు,మాజీ జిల్లా కార్యదర్శి తిరుపతయ్య అన్ని మండలాల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఉగ్రదాడిపై వాకర్స్ నిరసన




**తిరుపతి, ఏప్రిల్ 29(నిఘా న్యూస్):** మానవత్వం లేని పాక్ మతోన్మాద ఉగ్రవాదంపై డిస్ట్రిక్ట్ 302వాకర్స్ ఇంటర్నేషనల్ క్యాబినెట్ మీట్ లో వాకర్స్ సభ్యులు వార్ ప్రకటించారు. మంగళవారం తిరుపతి జిల్లా పుత్తూరులోని వాకర్స్ అసోసియేషన్ కార్యాలయంలో వాకర్స్ గవర్నర్ ఆర్ మాధవ నాయుడు, ఎలెక్ట్ ప్రెసిడెంట్ డాక్టర్ రవి రాజు ఆధ్వర్యంలో క్యాబినెట్ మీట్ జరిగింది. ఈ సందర్భంగా కాశ్మీర్ ఘటనకు అశ్రు నివాళి అర్పించి, పాక్ ఉగ్రవాద మతోన్మాదం పై నిరసన వ్యక్తం చేశారు. కాశ్మీర్ ప్రహల్గాంలో పర్యాటకులను పాక్ ఉగ్రవాదులు కాల్చి చంపడం హేయమైన చర్యగా అభివర్ణించారు. డిస్టిక్ 302 ఇంటర్నేషనల్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలోని అన్ని వాకర్స్ అసోసియేషన్ లో సకాలంలో ఎన్నికలు నిర్వహించి, ఇంటర్నేషనల్ వాకర్స్ నియమ నిబంధనలకు అనుగుణంగా నడుచుకోవాలన్నారు. సకాలంలో సభ్యత్వాలు పూర్తిచేసి, వాకర్స్ క్లబ్ బైలాస్ ప్రకారం ప్రతి సభ్యుడు వ్యవహరించాలన్నారు. నూతన కార్యవర్గం ఏర్పడిన తర్వాత వాకర్స్ గవర్నర్ డిస్ట్రిక్ట్ అధ్యక్షులు తదితర ముఖ్య నాయకుల సమక్షంలో బాధ్యతలు తీసుకోవాలన్నారు. జూన్ నెల 29న జరగనున్న వాకర్స్ ఇంటర్నేషనల్ సమావేశాన్ని దిగ్విజయం చేయడానికి చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి సుదీర్ఘ%శీ%గా చర్చించారు. తిరుపతిలో జరగనున్న వాకర్స్ మీట్లో అన్ని వాకర్స్ అసోసియేషన్లు, క్లబ్బులు భాగస్వామ్యమై ఐకమత్యంతో విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో గవర్నర్ రావెళ్ల మాధవ నాయుడు, ఎలెక్ట్ ప్రెసిడెంట్ డాక్టర్ రవి రాజు, వాకర్స్ క్లబ్ నేతలు ఆర్కాట్ కృష్ణ ప్రసాద్, శ్రీనివాసులురెడ్డి, చల్లా ముని కృష్ణయ్య, కృష్ణంరాజు, కేఎల్ మూర్తి,రామచంద్ర రాజు, వినాయక సాగర్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్ష ఉపాధ్యక్షులు సాంబశివారెడ్డి, సుకుమార్ రాజు, సభ్యులు చంద్రమోహన్, నిరంజన్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## పూడ్చిన మట్టిని తొలగిస్తున్న రియల్ వ్యాపారస్తులు



**అబ్దుల్లాపూర్‌మెట్, ఏప్రిల్ 29 (నిఘా న్యూస్):** అబ్దుల్లాపూర్ మెట్ మండల పరిధి అనాజ్ పూర్ గ్రామంలోని ఇంద్రమ్మ సాగర్ ,వేముల కత్వాను జీనియస్ రియల్ ఎస్టేట్ వాళ్లు కబ్జా చేయడాని వ్యతిరేకిస్తూ సిపిఎం పార్టీ అధికారులకు ఫిర్యాదు చేయడంతో రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు పూడ్చిన మట్టిని తీస్తున్నారు. రెవిన్యూ అధికారులు , సర్వేయరు, ఇరిగేషన్ అధికారులు వచ్చి సర్వే చేసి ఎఫ్ టి ఎల్, బప్పర్ జోన్లను గుర్తించారని ఆ ప్రాంతాన్ని సిపిఎం పార్టీ బృందం అనాజ్ పూర్ గ్రామ రైతులతో కలిసి సిపిఎం పార్టీ నాయకులు పరిశీలించినట్టు తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి, వర్గ సభ్యులు ఏర్పుల నరసింహ మాట్లాడుతూ ఇంద్రమ్మ సాగర్, వేముల కత్వాలు నైజాం కాలంలో కట్టిన డ్యాములని ఈ చెరువు వల్ల అనాజ్ పూర్ కింది భాగంలో దాదాపు 500 ఎకరాలు సాగు భూములు పంటలు పండిస్తున్నారని అన్నారు. ఈ ప్రాంతంలో ఇందిరమ్మ సాగర్ ఉండడంవల్ల భూగర్భ జలాలు ఉన్నాయని ఈ చెరువు గనక పూడ్చివేస్తే ఆ ప్రాంతంలో గ్రామాలకు పంటలకు, పశువులకి గొర్రెల, మేకలకి, మత్స్యకారులకి ఇబ్బందిగా మారుతుందని అన్నారు. అందువల్ల ఇప్పటివరకు ఎన్నడూ ఎండిపోని ఇందిరమ్మ సాగర్ జీవనది లాగా ఈ ప్రాంతంలో ఉపయోగపడుతుంది కావున సర్వే అధికారులు, ఇరిగేషన్ అధికారులు, ఎటువంటి ప్రలోభాలకు గురికాకుండా సర్వే చేసి చెరువుని కత్వని రక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కావాలి రాములు, కావలి జంగయ్య, రవికుమార్, మహేష్, ముత్యాలు పాల్గొన్నారు.

## క్రీడల్లో గెలుపోటములు సహజమే: ఎమ్మెల్యే




**రాజేంద్రనగర్, ఏప్రిల్ 29(నిఘా న్యూస్):** క్రీడలు శారీర దారుఢ్యానికి ఎంతో దోహదపడతాయని క్రీడల్లో గెలుపోటములు సహజమే అని స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. సర్కిల్ పరిధిలోని శివరాంపల్లి విజయ్ ఆనంద్ గార్డెన్‌లో రాజేంద్రనగర్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ జర్నలిస్టుల 2025 క్రికెట్ టోర్నమెంట్‌ను జర్నలిస్టులు స్నేహభావంతో ఐక్యతతో నిర్వహించుకున్నారు. ఇందులో, ఏ, బి, సి,డి, నాలుగు జట్టులు పాల్గొనగా, చివర్లో,సి, జట్టు, డి జట్ల మధ్య హోరాహోరిగా సాగిన క్రికెట్ మ్యాచ్, చివరకు, టై అయ్యింది.దింతో, సి,జట్టు, డి, జట్టులను విజేతలుగా ప్రకటించారు. ముగింపు కార్యక్రమానికి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిధిగా విచ్చేసి విజేతలతో పాటు క్రీడల్లో పాల్గొన్నవారికి బహుమతులను ప్రదానం చేసారు. మహిళలకు, బుడగల బ్లాస్టింగ్, మ్యూసికల్ చైర్, లెమన్ స్పూన్, పోటీలు, చిన్నారులకు, మ్యూజీ కల్ చైర్, పరుగుల పోటీ,లు నిర్వహించారు. విజేతలుగా నిలిచిన వారికి సైతం బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ జర్నలిస్టులు,వారి కుటుంబ సభ్యులు, స్థానిక బిఆర్ఎస్ నేతలు పడమటి శ్రీధర్ రెడ్డి ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న టిడిఆర్ బాండ్ల మేళా
### అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి



**తిరుపతి, ఏప్రిల్ 29(నిఘా న్యూస్):** తిరుపతి నగరంలో మాస్టర్ ప్లాన్ రోడ్లలో భూములు కోల్పోయిన వారికి టీడీఆర్ బాండ్లు ఇచ్చేందుకు నిర్వహిస్తున్న టిడిఆర్ బాండ్ల మేళా కార్యక్రమం కొనసాగుతోందని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం ఈ నెల 5 వ తేదీ నుండి నగరపాలక సంస్థ కార్యాలయంలో టిడిఆర్ బాండ్ల దరఖాస్తుల పరిశీలన కొరకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించిన విషయం విదితమే. ఈ మేళాలో సుమారు 200 దరఖాస్తుల వరకు పరిశీలించడం జరిగిందని తెలిపారు. అర్హత ఉన్న వారికి టీడీఆర్ బాండ్లు పంపిణీ కూడా చేశామని తెలిపారు. మిగిలిన వారి యొక్క దరఖాస్తుల పరిశీలన, రిజిస్ట్రేషన్ చేసే ప్రక్రియను కొనసాగిస్తున్నామని తెలిపారు. ప్రజలు విచ్చేసి తమ భూములకు సంబంధించిన పత్రాలను అందజేసి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. డీసీపీ మహా పాత్ర, ఏసిపిలు, ప్లానింగ్ సెక్రటరీలు అందరూ నగరపాలక సంస్థ కార్యాలయంలో అందుబాటులో ఉంటారని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అదనపు కమిషనర్ ఆ ప్రకటనలో కోరారు.

## 163సర్వే నెంబర్ కాలనీకి నామకరణ
### ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మేకల రాజా మాదిగ



**మధిర, ఏప్రిల్ 29 (నిఘా న్యూస్):** ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మేకల రాజా మాదిగ డిమాండ్ చేశారు. మంగళవారం మధిర మున్సిపాలిటీ–ఆత్కూరు గ్రామ పరిధిలోని 163 సర్వే నెంబర్ కాలనీ వాసుల సమస్యలపై మేకల రాజా మాదిగ మాట్లాడుతూ.. 163 సర్వేలో పేదలు ఇల్లు నిర్మించుకొనేటందుకు గత దశాబ్ద కాలం క్రితం 206 మంది పేదలకు ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం పట్టాలు పంపిణీ చేసిందన్నారు.అయితే ఆనాటి నుండి నేటి వరకు ఈ కాలనీలో పేదలకు సరైన మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు.మంచినీరు,రోడ్లు,ఇండ్లు విద్యుత్తు,తదితర సమస్యలతో ఇక్కడ నివాసం ఉంటున్న పేదలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.కనీసం ఈ కాలనీ వాసులు మాది ఫలానా కాలనీ అని చెప్పుకునేటందుకు నేటి వరకు కాలనీకి నామకరణ చేయక పోవడం అధికారుల నిర్లక్ష్యానికి ఇదొక నిదర్శనమని అన్నారు.తక్షణమే ఇక్కడ మౌలిక వసతులతో పాటు అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొన్నారు.

# శ్రీ భద్రకాళి కళ్యాణ బ్రహ్మోత్సవములు ప్రారంభం



**వరంగల్ ఏప్రిల్ 29 (నిఘా న్యూస్):** చరిత్ర ప్రసిద్ధిగాంచిన వరంగల్ మహానగరంలో స్వయం వ్యక్తమై దర్శింపవచ్చిన భక్తుల పాలిట కోరిన కోర్కెలకు కొంగు బంగారమగుచూ పరమపావనమైన పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ భద్రకాళీ దేవస్థానంలో 29నుండి 10వ తేదీ వరకు అత్యంత వైభవోపేతంగా నిర్వహింపబడే శ్రీ భద్రకాళీ భద్రేశ్వరుల కళ్యాణ బ్రహ్మోత్సవాలకు మంగళవారం అంకురార్పణ జరిగినది.అమ్మవారికి నిత్యాహ్నికం నిర్వహించిన పిమ్మట ఆలయ అర్చకులు అమ్మవారికి ఉత్సవాంగీకార ప్రార్థన జరిపారు. అనుజ్ఞ లభించిన వెంటనే అమ్మవారికి బ్రహ్మోత్సవాలను ప్రారంభించారు. ఈ రోజు కార్యక్రమంలో భాగంగా ముందుగా గణపతి పూజ, పుణ్యహవాచనం, నాంది, ఇడాహ వాచనం, బ్రహ్మకూర్చహోమం, పంచగవ్య ప్రాశన, ఋత్విగ్వరణం, మధుపర్కవిధి జరిపి వాస్తుయాగం, పర్యగ్నికరణం, మృత్సంగ్రహణం, ధ్వజాధివాస కార్యక్రమాలు నిర్వహించి ఉదయం గణపతి సేవను, సాయంకాలం సుబ్రహ్మణ్య సేవ నిర్వహించి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ జరిపారు. ఈ బ్రహ్మోత్సవాలను కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ (కుడా) చైర్మన్ ఇనుగాల వెంకట్రాం రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్సవాలను ప్రారంభించారు. అనంతరం ప్రతిసరబంధం, ఉదకశాంతి నిర్వహించి రక్షోఘ్న హోమం అనంతరం బ్రహ్మోత్సవ అంకురార్పణ జరిపి సాయంతన పూజ నిర్వహించడంతో కార్యక్రమం పూర్తయింది. ఈ రోజు అంకురార్పణ కార్యక్రమానికి వరంగల్ ఉమ్మడి జిల్లా మున్నూరు కాపు సంఘం వారు ఉభయదాతలుగా వ్యవహరించారు. ఆలయానికి విచ్చేసిన మున్నూరుకాపు సంఘం సభ్యులు వందలాదిగా వరంగల్ జిల్లా ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కటకం పెంటయ్య నేతృత్వంలో మేళతాళాలతో పట్టుచీరలు, పూజా ద్రవ్యాలు అమ్మవారికి సమర్పించి పూజాదికములు నిర్వహింపజేశారు. బ్రహ్మోత్సవాల ధ్వజారోహణకు ధ్వజపటాన్ని అత్యంత సుందరంగా తయారు చేసి ఇచ్చిన ఇంజనీరింగ్ విద్యార్థి గంద్రాతి వర్షక్ ను ఆలయానికి విచ్చేసిన భక్తులు అభినందించారు. ఆలయ ఉత్సవ ధ్వజారోహణ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు మానసిక, శారీరక రోగాలు తొలగిపోతాయని ధ్వజారోహణ సందర్భంలో నివేదించిన ప్రసాదాన్ని భుజించడం వల్ల గర్భదోషాలు తొలగిపోయి సంతానవంతులౌతారని ప్రధానార్చకులు భద్రకాళి శేషు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్నూరు కాపు సంఘం ప్రముఖులలో మున్నూరు కాపు సంఘం గౌరవ అధ్యక్షులు గైనేని రాజన్, జిల్లా అధ్యక్షులు కటకం పెంటయ్య, గౌరవ సలహాదారు ఈ.వి. శ్రీనివాస్, తోట వెంకటన్న, కనుకుంట్ల రవికుమార్, బక్కి రాజ్ కుమార్, కందుల సుజనా కాంత్, పాటి శ్రీనివాస్, శ్రీధర్, వొడితెల రాము, సత్యనారాయణ, మాడిశెట్టి వరుణ్, చందు, సతీష్, కుమారస్వామి, ప్రకాష్, కనుక రాములు, మహేందర్ తదితరులు పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణమంతా భక్తుల సౌకర్యార్థం చలువ పందిళ్ళు, చల్లటి త్రాగునీరు, ఉచిత ప్రసాద వితరణ తదితర ఏర్పాట్లను దేవాలయ కార్యనిర్వహనాధికారి, అసిస్టెంట్ కమీషనర్ శేషు భారతి చేశారు. వేలాదిగా భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ధ్వజారోహణ కార్యక్రమంతో 10 రోజుల పాటు జరిగే బ్రహ్మోత్సవాలు ప్రారంభమౌతాయని యావన్మంది భక్తులు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులవ్వాలని ఆలయ ప్రధానార్చకులు భద్రకాళి శేషు తెలిపారు.

# గొర్రెల దొంగలను అరెస్ట్ చేయాలి

### డీసీపీకి ఫిర్యాదు చేసిన కురుమ సంఘం




**ఎల్బీనగర్, ఏప్రిల్ 29 (నిఘా న్యూస్):** కొహెడలో గొర్రెల కాపరి రాచూరి నవీన్ కురుమపై దాడి చేసి పది కత్తి పోట్లు పొడిచి, 39 గొర్రెలను ఎత్తుకెళ్లిన దొంగలను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తూ డీసీపీకి ఫిర్యాదు చేసిన కురుమ సంఘం రాష్ట్ర నేతలు.

ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి గొరిగే మల్లేష్ కురుమ రాష్ట్ర ఉపాధ్యక్షులు వస్పరి శంకర్ కురుమ, ఉప్పల్ జోన్ అధ్యక్షుడు రేవు కృష్ణ కురుమ, ప్రధాన కార్యదర్శి చౌదరిపల్లి పర్వతాలు కురుమ, వెలుగు గుట్ట దేవాలయం చైర్మన్ జన్ని రఘు కురుమ ఉప్పల్ కోశాధికారి సాగ పెంటయ్య కురుమ,ఉప్పల్ డివిజన్ నూతన అధ్యక్షుడు మోటి నర్సింహ కురుమ పాల్గొన్నారు. ఎల్బీ నగర్ కామినినేని హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న రాచూరి నవీన్ కురుమను పరామర్శించారు.

# మే రెండున... జగద్గురువు ఆదిశంకరాచార్యుల జయంతి

### డా. హయగ్రీవా చార్యులచే శంకర వైభవంపై ధార్మిక ప్రవచనం



**ఆళ్లగడ్డ, ఏప్రిల్ 29 (నిఘా న్యూస్):** వైశాఖ శుద్ధ పంచమి జగద్గురువు శ్రీ ఆదిశంకరాచార్యుల జయంతి సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ పట్టణం, మల్లికార్జున శాస్త్రి వీధిలోని శ్రీ ఆదిశంకరాచార్య మందిరం నందు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో నాలుగు రోజుల ధార్మిక కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి.

ఈ సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి మాట్లాడుతూ మూడు రోజులపాటు ధార్మిక ప్రవచనాలు, స్థానిక భజన మండలిచే భజనలు, మే 2వ తేది శుక్రవారం శ్రీ ఆదిశంకరాచార్య జయంతి సందర్భంగా గోపూజ, కుంకుమార్చన కార్యక్రమాలతో పాటు ప్రముఖ సంస్కృత పండితులు డాక్టర్ దివి హయగ్రీవాచార్యులచే శంకర వైభవంపై ధార్మిక ప్రవచనం తదితర కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

కార్యక్రమాలు ప్రారంభం సందర్భంగా మొదటిరోజు భక్తితత్త్వంపై విశ్రాంత జిల్లా న్యాయమూర్తి కాశీభట్ల శివప్రసాద్ ప్రవచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ధర్మ ప్రచార మండలి సభ్యులు టి.వి.వీరాంజనేయరావు, జాతీయ సాహిత్య పరిషత్ జిల్లా సమన్వయకర్త సి.రామకృష్ణ, శ్రీ ఆదిశంకరాచార్య మందిర నిర్వాహకులు కాశీభట్ల వెంకట విజయలక్ష్మి, అడ్వకేట్ సాయి స్వరూప్, సత్య ప్రసాదు, శ్రీకాంత్ రెడ్డి, శ్రీ ఆదిశంకర సేవా సత్సంగ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బెల్లి లలిత జయంతి వేడుకలు

**భువనగిరి, ఏప్రిల్ 29 (నిఘా న్యూస్):** భువనగిరి పట్టణ కేంద్రంలో తెలంగాణ గాన కోకిల, తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకురాలు బెల్లి లలితక్క జయంతి వేడుకలను అమరవీరుల స్థూపం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ పార్టీల నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం బరి గీసి కొట్లాడిన వీర వనిత బెల్లి లలితక్క అని, ఆమె ఆశయాల కోసం ప్రతి ఒక్కరూ పనిచేయాలని కోరారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మంచినీళ్ల కోసం ఫ్లోరైడ్ సమస్య, వ్యభిచార నిర్మూలన కోసం, సమ సమాజ స్థాపన కోసం అహర్నిశలు శ్రమించి తన పాటల ద్వారా ప్రజలను చైతన్యం చేసిన గొప్ప మహా ప్రజా నాయకురాలని అన్నారు.

తన పాటల ద్వారా తెలంగాణ ప్రజలలో వస్తున్న చైతన్యన్నీ తట్టుకోలేక కొన్ని దుష్టశక్తులు 17 ముక్కలుచేసి చంపారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అమరవీరుల పేరుపైన భవనం నిర్మించి, బెల్లి లలితక్క విగ్రహాన్ని జిల్లా కేంద్రంలో ఏర్పాటుచేసి ఆమె స్మారకార్థం ఒక గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. పాఠ్య పుస్తకాలలో లలితక్క జీవిత చరిత్రను చేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు తంగల్లపల్లి రవికుమార్, బెల్లి చంద్రశేఖర్ యాదవ్, గుండెబోయిన సురేష్ యాదవ్, ర్యాకాల రమేష్ యాదవ్, బాలన్న, కైరంకొండ వెంకటేష్, బీసుకుంట్ల సత్యనారాయణ, సబర్కర్ వెంకన్న, కూర శివ,పర్వతి దశరథ యాదవ్, రంజిత్ యాదవ్, ముత్తు, మధుకర్ యాదవ్, పుట్ట శివ యాదవ్, భాగ్యరాజు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



# క్లిష్ట పరిస్థితుల్లో దేశ ఐటీ రంగం

- ప్రశ్నార్థకంగా మారిన టిసిఎస్, ఇన్ఫోసిస్,విప్రో కంపెనీల మనుగడ
- చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు



**చిత్తూరు, ఏప్రిల్ 29(నిఘా న్యూస్):** భారత ఆర్థిక వ్యవస్థకు ఊతనిచ్చిన ఐటీ రంగం ప్రస్తుతం క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటుందని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రశ్నార్థకంగా మారిన ఐటీ రంగం స్థితిగతులపై చిత్తూరు ఎంపి దగ్గుమళ్ళ మంగళవారం ఢిల్లీ నుంచి స్పందించారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారతదేశం అధిరోహణ ఇంజిన్ ఐటీ రంగమన్నారు. ప్రస్తుతం దేశ ఐటి పరిశ్రమ ఇప్పుడు అపూర్వమైన అంతరాయాన్ని ఎదుర్కొంటున్న క్లిష్టమైన దేశమన్నారు. కుంచించుకుపోతున్న క్లయింట్ బడ్జెట్లను ఎదుర్కొంటుందని చెప్పారు. ఆటోమేషన్ వేగవంతం కావడం, భౌగోళిక రాజకీయ హెడ్‌విండ్‌లను తీవ్రతరం చేయడం, ఈ రంగం జెయింట్స్, ఇన్ఫోసిస్, టిసి, విప్రో జాగ్రత్త సంకేతాలను జారీ చేయడం వంటి పరిణామాలు ఆందోళన కలిగిస్తున్నా యన్నారు. వృద్ధికి పర్యాయపదంగా ఒకసారి, పరిశ్రమ సున్నా వృద్ధి అంచనాలు, స్టాక్ ధరలను తగ్గించడం, విస్తృత నియామకాలను నియంత్రించడం వంటి అంశాలు తిరోగమనాన్ని చూస్తున్నాయని పేర్కొన్నారు. ఒకప్పుడు అభివృద్ధి చెందుతున్న ఈ రంగం ఆశయాల ద్వారా రూపొందించ బడిన బెంగళూరు స్కైలైన్, అనిశ్చిత భవిష్యత్తును ప్రతిబింబిస్తుందని, ఈ పరిశ్రమను ఆయన ఓ ఉదాహరణగా తెలియజేశారు. ఇండియా ఐటి సూచిక ఈ సంవత్సరం దాదాపు 20 శాతం తగ్గిందని చెప్పిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు. సాపేక్షంగా స్థిరమైన నిఫ్టీ 100 కి పూర్తి విరుద్ధంగా, ఈ రంగం స్థితిస్థాపకతపై విశ్వాసాన్ని తగ్గిస్తుందన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆధ్వర్యంలో సుంకాల లక్ష్యంతో సహా రక్షణాత్మక విధానాల పునరుత్థానం ద్వైపాక్షిక వ్యాపార సంబంధాలను మరింత దెబ్బతీసిందని ఆవేదన వ్యక్తం చేశారు. తయారీ, రిటైల్ వంటి పరిశ్రమలు బడ్జెట్ కోతలు, ప్రాజెక్ట్ రద్దులతో స్పందించాయనీ. అయితే ఇది ఒకప్పుడు అనుభవించిన భారతీయ ఐటి సంస్థలు ఈ షిఫ్టులు అనాలోచిత వాతావరణాన్ని ప్రవేశపెట్టాయన్నారు. ఏదేమైనా స్థితిస్థాపకత పాకెట్స్ మిగిలి ఉన్నాయనీ. బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్ డొమైన్ సాపేక్ష స్థిరత్వాన్ని ప్రదర్శిస్తూనే ఉందన్నారు. ఇది కొనసాగించే సన్నని థ్రెడ్‌ను అందిస్తుందని ఎంపీ చెప్పారు. ప్రపంచ డిమాండ్ ప్రకృతి దృశ్యం వేగంగా అభివృద్ధి చెందుతోందనీ, ఐతే ఇప్పుడు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్లౌడ్ టెక్నాలజీస్, సైబర్ సెక్యూరిటీలో నైపుణ్యాన్ని కోరుకుంటారన్నారు. కోడింగ్ కోసం బల్క్ మానవశక్తి అవసరం లేదని అందువల్ల ఇది వాల్యూమ్ ఆధారిత డెలివరీ మోడల్ నుండి అధిక-విలువ ఆవిష్కరణలో పాతుకుపోయిన వాటి వరకు అభివృద్ధి చెందాలన్నారు. భారతీయుడు ఈ డొమైన్ లేదా రిస్క్ వాడుకలో ఉన్న బలమైన దావాను అమలు చేయాలని సూచించారు. అప్పుడే భారత దేశ ఐటీ రంగం ప్రపంచ నాయకుడిగా తన స్థానాన్ని తిరిగి పొందుతుందని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ అభిప్రాయ పడ్డారు.

# జిహెచ్ఎంసి స్పోర్ట్స్ అధికారుల అత్యవసర సమావేశం

### స్విమ్మింగ్ పూల్ కోచ్‌లు, సిబ్బందిపై వచ్చిన ఆరోపణలపై విచారణ



నిఘా ఎఫెక్ట్..

**హైదరాబాద్, ఏప్రిల్ 29 (నిఘా న్యూస్):** జిహెచ్ఎంసి స్విమ్మింగ్ పూల్‌లో లంచాల రాజ్యం అనే శీర్షికతో మంగళవారం నిఘా తెలుగు జాతీయ దినపత్రికలో ప్రచురితమైన వార్త కథనానికి ఆ శాఖ ఉన్నతాధికారులు స్పందించారు. ఆన్ లైన్ పక్కనపెట్టి నేరుగా కోచ్‌లు, సిబ్బంది డబ్బులు తీసుకుంటున్నట్లు, ఈత నేర్పించడానికి రూ. 2000 వసూలు చేస్తున్నట్లు వచ్చిన ఆరోపణలపై జిహెచ్ఎంసి ఉన్నతాధికారులు విచారణకు ఆదేశించారు. ఈ మేరకు మంగళవారం జిహెచ్ఎంసి అడిషనల్ కమిషనర్ యాదగిరిరావు, హైదరాబాద్ జోన్ స్పోర్ట్స్ విభాగం అసిస్టెంట్ డైరెక్టర్ రెహానా బేగం, గేమ్స్ ఇన్స్ట్రక్టర్ మాధవిలు చాదర్ ఘాట్ విక్టరీ ప్లేగ్రౌండ్ లో స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఇన్ ఛార్జ్ లతో ప్రత్యేకంగా సమావేశమై వారికి పలు సూచనలు చేశారు. స్విమ్మింగ్ పూల్ కు వచ్చేవారి వద్ద సిబ్బంది డబ్బులు తీసుకువద్దని, తీసుకుంటే చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు. ఆన్ లైన్ ద్వారా డబ్బులు చెల్లించిన వారికి మాత్రమే స్విమ్మింగ్ పూల్‌లోకి అనుమతి ఇవ్వాలని అధికారులు ఆదేశించారు. స్విమ్మింగ్ పూల్ ఇన్ ఛార్జ్‌లు సమయపాలన పాటించాలని, స్విమ్మింగ్ పూల్ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులు సూచించారు. క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని, ప్రస్తుత వేసవి సెలవుల నేపథ్యంలో పిల్లలు, విద్యార్థులు, యువతను వారికి ఇష్టమైన క్రీడల్లో ప్రోత్సహించాలని ఇంచార్జ్‌లకు అధికారులు సూచనలు చేశారు.

# అప్పన్న స్వామి... చందనోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్



**విశాఖపట్నం, ఏప్రిల్ 29 (నిఘా న్యూస్):** సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారి చందనోత్సవం ఏర్పాట్లను విశాఖ జిల్లా కలెక్టర్ ఎం ఎన్ హరేంద్ర ప్రసాద్ మంగళవారం పరిశీలించారు. జాయింట్ కలెక్టర్ కే.మయూర్ అశోక్ భీమిలి ఆర్డిఓ సంగీత్ మాధుర్ ఇతర అధికారులతో కలిసి ఏర్పాట్లను సమీక్షించిన కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఏర్పాట్లపై అవగాహన కోసం నిర్వహించిన డ్రైవ్ లో అధికారులు పాల్గొన్నారు.

# ఇన్నోవేషన్ విజేతలను ప్రకటించిన బోయింగ్




**హైదరాబాద్, ఏప్రిల్ 29 (నిఘా న్యూస్):** యూనివర్సిటీ విద్యార్థులు ప్రాథమిక దశలో ఉన్న స్టార్టప్ వాణిజ్యవేత్తలతో కూడిన ఏడు బృందాలు బోయింగ్ యూనివర్సిటీ ఇన్నోవేషన్ లీడర్‌షిప్ డెవలప్‌మెంట్(బిల్డ్) పోటీ నాలుగో ఎడిషన్ 2024-25లో విజేతలుగా నిలిచినట్లు బోయింగ్ ఇండియా అండ్ సౌత్ ఏషియా ప్రెసిడెంట్ సలీల్ గుప్తే మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అయన మాట్లాడుతూ థ్రస్ట్ వర్క్ డైనెటిక్స్, నెక్సస్ పవర్, ఎక్స్ ట్రీవ్ ఇన్నోవేషన్స్, క్వాలివన్ టెక్నాలజీస్, రాఫా బయోనిక్స్, హైప్రిక్స్ ఏవియేషన్, త్రిశూల్ స్పేస్ జట్లు విజేతలుగా నిలిచాయని తెలిపారు. ఏరోస్పేస్, డిఫెన్స్, టెక్నాలజీ, సోషల్ ఇంపాక్ట్, సస్టైయినబిలిటీ రంగాల్లో తమ ఆలోచనలను స్పాన్సర్ చేసే ఈ విజేత జట్లకు రూ.10 లక్షల ఆర్థిక గ్రాంట్ లభిస్తుందన్నారు.

# ఆపరేషన్ కగార్‌ను తక్షణమే ఆపి వేయాలి




- మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి
- ఆదివాసి, దళిత, గిరిజన, ప్రజా సంఘాల డిమాండ్
- నేడు ములుగులో జరిగే శాంతి ర్యాలీని విజయవంతం చేయాలని పిలుపు

**హన్మకొండ, ఏప్రిల్ 29 (నిఘా న్యూస్):** ఆపరేషన్ కగార్‌ను తక్షణమే నిలిపివేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని ఆదివాసి, దళిత, గిరిజన, ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం హనుమకొండలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన చేపట్టి ఆపరేషన్ కగార్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ గత కొన్ని నెలలుగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్ మూలంగా నిరాయుధులైన ఆదివాసీలు, మహిళలు, చిన్నపిల్లలు ప్రాణాలు కోల్పోతున్నారని, ప్రజలు సాధారణ జీవితం గడపలేక భయాందోళనలు చెందుతున్నారని, తాగు నీరును కూడా సేకరించుకోలేని దీన స్థితిలో చనిపోయే స్థితికి చేరుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి సైనిక చర్య ను నిలిపి వేసి,ఆదివాసి ప్రాంతంలో అభివృద్ధిని స్థాపించుటకు తక్షణం మావోయిస్టులతో చర్చలు జరపాలని కోరారు. నేడు ములుగులో జరిగే శాంతి ర్యాలీలో ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, వివిధ ప్రజాసంఘాలు, కుల సంఘాల నాయకులు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దళిత, గిరిజన, ఆదివాసి, ప్రజాసంఘాల నాయకులు సోమ రామ్మూర్తి, జిలుకర శ్రీనివాస్, మాదాసి సురేష్, బొట్ల బిక్షపతి, జై సింగ్ రాథోడ్, నున్న అప్పారావు, సిద్ధమైన లక్ష్మీనారాయణ, తెలంగాణ కొమురయ్య, ఐతం నగేష్ బాదావత్ రాజు, అజ్మీర వెంకట్, సిద్దిరాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.




Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com